
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 13, మార్చి 2025 | 16 పేజీలు


## ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి

- మార్చి 15లోగా వంద శాతం ఆస్తి పన్ను వసూలు చెయ్యాలి..

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్

6వ పేజీలో...




# మధిర గడప.. దాటేదెప్పుడు?

## డిప్యూటీ సీఎం అంటే మధిరకే పరిమితమా..

జెండా మోసిన కార్యకర్తలకు అండగా ఉండేదెప్పుడు

గాలి మోటారులో వచ్చి వెళుతూ ఉమ్మడి జిల్లాను పట్టించుకోని భట్టి

జిల్లా వ్యాప్తంగా భట్టిపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

2వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త :** ఆయన రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి.... తెలంగాణ రాష్ట్రంలోని డిప్యూటీ సీఎంగా పర్యటిస్తూ పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల్లో పాల్గొంటున్నారు. ఏమైందో ఏమో కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వచ్చే సరికి మధిర నియోజకవర్గం గడపదాటి బయటకు కాలుమోపడం లేదు. దీంతో ఉమ్మడి జిల్లాలోని మనం నమ్ముకున్న పూర్వ కాంగ్రెస్ కార్యకర్తలు నేతల్లో ఆందోళన చెందుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా అసెంబ్లీలో బయట బీఆర్ఎస్‌పై ధిక్కార స్వరాన్ని వినిపించి రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలబడ్డారు ఆయనే రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఒక వైపు సీఎం రేవంత్‌రెడ్డి, మరోవైపు మల్లు భట్టి విక్రమార్కలు పాదయాత్రలు ద్వారా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు.

ఎన్నికల అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి రాగ మల్లు భట్టి విక్రమార్కపై డిప్యూటి సీఎం పదవి దక్కింది. భట్టి విక్రమార్క పాదయాత్ర సమయంలో సైతం ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు అండగా నిలిచారు.





శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర.. అభివృద్ధి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్‌లో మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

16వ పేజీలో...

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 12 ప్రభాతవార్త**

ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ



9లో..

# విద్యార్థులు పరీక్షల.. భయాన్ని జయించాలి

చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు

పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్ధతులపై అవగాహన కలిపించిన కలెక్టర్

# మధిర గడప దాటేదెప్పుడు

(మొదటి పేజీ తరువాయి..)

ఆయనకు చేదోడు వాదోడుగా అడుగులో అడుగేసి పాదయాత్రలో కథం తొక్కారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో విస్తారంగా తిరుగుతూ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో బిజీ బిజీగా ఉంటూ కలియ తిరుగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా విషయానికి వచ్చే సరికి మధిర నియోజకవర్గం గడపదాటి కాలు బయటకు మోపడం లేదు. కాంగ్రెస్‌లోని గ్రూప్ రాజకీయాల వల్లనో, ఉమ్మడి జిల్లాలోని ఇతర ప్రజా ప్రతినిధులు సంబంధాలు తగ్గిపోవడం వల్లనో ఏమో కానీ ఆయన మధిరకే పరిమిత మవడంతో ఆయన కోసం కష్టించి పనిచేసిన కార్యకర్తలు మనోవేదన చెందుతున్నారు. కార్పొరేషన్ల పదవులు సైతం ఆయన నియోజకవర్గీయులకే ఇప్పించుకొని కేవలం మధిర నియోజకవర్గానికే నిధులు వరదలా పారించి రూ.2వేల కోట్ల విలువ చేసే పనులు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కలియ తిరుగుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మీకు అండదండగా ఉంటానంటూ మీ కష్టాల్లో పాలుపంచుకుంటానంటూ కష్టపడ్డ కార్యకర్తల్లో మనోధైర్యం నింపి బీఆర్ఎస్ పాలనను ఎదుర్కొని నిలబడ్డ కార్యకర్తలకు పదవులు సైతం వరిస్తాయని వారు తెలిపారు. కానీ ప్రస్తుతం ఆయన నియోజకవర్గానికే పరిమితం కావడంతో జిల్లాలోని కాంగ్రెస్ వాదులు ఆయన అభిమానులు భగ్గున మండిపడుతున్నారు. ఒక విధంగా రాష్ట్రంలో అత్యంత కీలకమైన పదవిని పొంది మునపటి కలుపుగోలు తనం ఆయనలో కనుమరుగు అవడంతో కాంగ్రెస్ వాదులు భట్టికి తగదని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వివిధ సబ్ కమిటీలకు నాయకత్వం వహిస్తూనే ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతల్లో తిరికలేకపోయినప్పటికి ఏమాత్రం సమయం దొరికిన మధిరకు వచ్చి వెళ్లుతున్నారు. ఆయన నియోజకవర్గంలోని బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ మండలాలకు పలు అభివృద్ధి పథకాలను తెచ్చి ఆ నియోజకవర్గ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. కానీ ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్ జిల్లాతో కలిపి 6.74లక్షల సాగు నీరు అందించే సీతారామ ప్రాజెక్టుతో పాటు పెండింగ్‌లో ఉన్న వివిధ ఇతర ప్రాజెక్టుల విషయంలో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని కాంగ్రెస్ వాదులే ఆరోపిస్తున్నారు. 1377 కోట్లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు పొరుగున ఉన్న జిల్లాకు నీరందించే సీతారామ ప్రాజెక్టు నిధులు లేక పనులు ముందుకు సాగడం లేదు. అలాగే ఆయా నియోజకవర్గాల్లోని ప్రధానమైన రహదారులు దెబ్బతిని మరమ్మత్తులకు నిధులు లేక ఆరోడ్లపై ప్రయాణమే కష్టమవుతోంది. అలాగే జాతీయ రహదారులు మినహా ఉమ్మడి జిల్లాలోని పంచాయితీ రాజ్ ఆర్అండ్‌బి రహదారులు దెబ్బతిన్నాయి. కీలకమైన ఆర్థిక శాఖను తమ చేతిలో ఉంచుకొని కూడా మధిర నియోజకవర్గంపై పెట్టిన ఖర్చులో ఇతర జిల్లాలోని నియోజకవర్గంలో కనీసం కూడా నిధులు మంజూరు చేయడం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతున్నారు. పదేండ్లు బీఆర్ఎస్‌తో కొట్లాడి అక్రమ కేసులు, జైళ్లపాలై ఉన్న కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపముఖ్యమంత్రి పదవి బయటకు రావడం మరో రెండు పదవులు కూడా జిల్లాకు దక్కడంతో ఇక తమకు తిరుగులేదని కష్టపడ్డ కార్యకర్తలకు అదే స్థాయిలో పదవులు వస్తాయని ఆశపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు నేడు నిరాశే మిగిలింది.

**– ఇలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేది ఎలా...?**

ఉపముఖ్యమంత్రి మధిర నుంచి గెలిపించి ఉపముఖ్యమంత్రి పదవి పొంది గ్రూపు రాజకీయాలతో మధిరకే పరిమితం కావడం సరైంది కాదని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొంటున్నారు. అయితే నియోజకవర్గంలో ఆయన సతీమణి మల్లు నందిని మాత్రం మధిర నియోజకవర్గ ప్రజల్లో ఉంటూ కార్యకర్తల్లో కలియతిరుగుతున్నారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకు అన్నట్టుగా డిప్యూటీ సీఎం పదవిలో ఉన్న కూడా తమ ప్రాంత ఉమ్మడి జిల్లాను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత మల్లు భట్టి విక్రమార్కపై ఉందని కార్యకర్తలు పేర్కొంటున్నారు.

**– భట్టి రాజకీయ ప్రస్థానం –**

ఏఐసిసి కార్యదర్శిగా, పిసిసి అధ్యక్షుడుగా పనిచేసిన మల్లు అనంతరాములు కుటుంబానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క తొలుత ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలు పెట్టి ఎమ్మెల్సీగా, నాటి వైఎస్ఆర్ మంత్రి వర్గంలో డిప్యూటీ స్పీకర్‌గా, చీఫ్ విప్‌గా పనిచేశారు. వామపక్ష పార్టీలకు పట్టుకొమ్మగా ఉన్న మధిర నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు వరుస విజయాలు నమోదు చేసుకున్నారు. ఐఏఎస్ కావాలన్న ఆయన ఆశయం అనుకోకుండా రాజకీయాలకు అడుగు పెట్టాల్సి రావడం స్వతహాగా చాలా చురుకైన తెలివైన వ్యక్తిగా భట్టికి పేరుంది. కానీ అన్ని భాగానే ఉన్న మిగతా నియోజకవర్గాలవైపు కన్నెత్తి చూడడం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. అలా కాకుండా బీఆర్ఎస్ పాలనలో పలు విధాలుగా ఇబ్బందులు పడి కాంగ్రెస్‌జెండాను భుజాన మోసిన కార్యకర్తలు మనో భావాలు దెబ్బతినకుండా ఉండేలా అన్ని నియోజకవర్గాలను సమాన దృష్టితో చూడాలని నాటి కలుపుగోలు తనం మళ్లీ ఆయనలో చిగురించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

మునగాల మార్చి 12 ప్రభాతవార్త

మునగాల మండల పరిధిలోని తాడ్వాయి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక్కరోజుఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నెమ్మది ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే ఉన్నత లక్ష్యాలతో చదువుపై దృష్టిసారించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదువుకున్నప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్ర పోషించిన తీరు పలువురు చూపరులను ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయు రా లు అమరగాని సరిత, అంగన్వాడీ టీచర్ మాలోత్ రాణి, అంగన్వాడీ ఆయా గుగులోత్ తులసి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ మాలోత్ జ్యోతి, హెల్త్ వర్కర్ మాలోత్ భీముడు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణ సిఐగా శివశంకర్

కోదాడ, మార్చి 12, ప్రభాతవార్త:

పట్టణ సీఐగా శివ శంకర్ నాయక్ బుధవారం బాధ్యతలను స్వీకరించాడు గతంలో ఇక్కడ పనిచేస్తున్న టి రాము సాధారణ బదిలీలలో భాగంగా హైదరాబాదుకు బదిలీ కాగా నల్లగొండలో పనిచేస్తున్న శివశంకర్ కోదాడకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కోదాడలో సీఐగా పనిచేసిన అనుభవం ఉన్న తనకు కోదాడ పట్టణం పై అవగాహన ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలతో పాటు పట్టణంలో దొంగతనాలు. ఇతర అసాంఘిక కార్యక్రమాల పట్ల దృష్టి సారించి పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

నడిగూడెం, మార్చి 12, ప్రభాతవార్త:

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారము దాత ముందుకు వచ్చి ఉచితంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. చివలూరి శ్రీనివాసాచార్యులు జ్ఞాపకార్థం కూతురు, అల్లుడు వేదాంతం చక్రధరాచార్యులు ఉదయశ్రీ లు పాడ్స్ పెన్నులు అందజేశారు. అదేవిధంగా పదవ తరగతిలో వార్షిక పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ.3,116, రూ.2,116, రూ.1,116 రూపాయలు నగదు బహుమతి అందజేయనున్నట్లు చివలూరి రామకృష్ణ పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారము అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మునగాల మార్చి 12 ప్రభాతవార్త

మునగాల మండల పరిధిలోని పాత ముకుందాపురం గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో బుధవారం స్వపరిపాలనా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయు ల వేషధారణ లో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డీఈఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా పాఠాలను బోధించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే కష్ట పడి ఉన్నత విద్య ను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రామ్మూర్తి, సీఆర్పీ కమల్ల కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్తురి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరామ్, నాగార్జున, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా వృద్ధాశ్రమంలో అన్నదానం



మునగాల మార్చి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముకుందాపురం లోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కూరపాటి పూర్ణకుమారి మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాధల ఆకలి తీర్చడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలి అన్నారు. భర్త కూరపాటి. రంగారావు కుమారులు రోహిత్ సాయి కృష్ణ ,గౌతమ్ కుమార్ గా (తక్ దీర్ టీ స్టాల్), వారు ఆశ్రమము లో కూరగాయలు, నిత్యావసరాలు నిల్వచేసుకోవడానికి రూ 25000 రూపాయలు విలువ చేసే ఒక ఫ్రిడ్జ్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోదాడ మాజీ ఎంపీపీ ఒరుగంటి పాండు విజయలక్ష్మి నడిగూడెం ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు నూనె నాగన్న , కోదాడ వాసవి క్లబ్ సెక్రటరీ పత్తి నరేందర్ ఆశ్రమ నిర్వాహకులు జ్యోతి తదితరులు!!పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల నూతన కార్యవర్గం



మునగాల మార్చి 12 ప్రభాతవార్త

మునగాల మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్ లో ఆర్.ఎం.పి, పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామీణ వైద్యుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మునగాల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు వెలది. వెంకటప్పా వారి మాట్లాడుతూ పరిమితికి మించి వైద్యం చేయకూడదని రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగు క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మునగాల మండలంలోని ఇబ్బందులు ఉన్న ఆర్.ఎం.పి, పి.ఎం.పి. లకు సంఘం తరపున వారిని ఆదుకుంటూ మని తెలిపారు. నూతన కమిటీ కోశాధికారి యార్లగడ్డ బిక్షం, నూతన కమిటీ అధ్యక్షుడు వెలది వెంకటప్ప వారి,కార్యదర్శి మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి రాంబాబు, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, గౌరవాధ్యక్షులు కాజా మొహిద్దిన్ ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ ఎన్నిక నిర్వహణలోజిల్లా నాయకులు ముకుందాపురం సరికొండ, నాగరాజు, లింగయ్య, రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల లక్ష్మీ నరసయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంతరం బ్రహ్మం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ దాంజీ, లక్ష్మణరావు బుర్రి .శ్రీను, కత్తి వెంకన్న, రేపాల మహేష్, జానీ పాషా, శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు

మునగాల మార్చి 12 ప్రభాతవార్త



ఆటోడ్రైవర్లకు పరిమితి మించి కూలీలను ఆటోలో తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ ప్రొబేషనరీ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూపరిమితికి మించి కూలీలను తరలిస్తున్న 5 ఆటోలను మండల కేంద్ర శివారులో పట్టుకొని బుధవారం పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఆటోలకు నిబంధనల ప్రకారం ఫైన్స్ విధించారు. కూలీలకు అవగాహన కల్పించారు. ఆటోడ్రైవర్లు డ్రైవింగ్ సీట్ కిరువైపులా కూలీలను కూర్చోబెట్టుకోవటం గాని, పరిమితికి మించి కూలీలు ఎక్కించుకున్న చర్యలు తప్ప వ న్నారు ఆటో డ్రైవర్లు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోకు ఆర్ సి,పొల్యూషన్ క్లియరెన్స్ ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి కానిస్టేబుల్ కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, మార్చి 12 - ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ వాహనదారులకు అవగాహన కల్పించాలిజిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న కాన్ఫరెన్స్ హాలు నందు అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా గత నెలలో వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు.అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో




నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి



నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.రాబోయే నెలలో జరగనున్న భద్రాచలం శ్రీరామనవమి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డీఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామీ,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఐటీ సెల్ సీఐ నాగరాజు రెడ్డి మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యకేంద్రాల్లో ఫార్మాసిస్ట్‌ల పాత్ర కీలకం

### -డియంహెచ్‌వో మురళీధర్

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి12,ప్రభాతవార్త:*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మాసిస్ట్‌లు ముఖ్య పాత్ర పోషిస్తారని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ అన్నారు. బుధవారం స్థానిక ఐఎంఏ హాల్లో ఫార్మాసిస్ట్‌లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో వారు మాట్లాడుతూ మందుల గడువుతేది పూర్తికాకుండా చూసుకోవాలని మందుల ఇండెంట్ మూడు నెలల ముందుగానే సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్ కి లెటర్ పెట్టాలన్నారు. మందుల డోసుల వివరాలను ఆరోగ్య



కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. ఏనిమియా ఉన్న గర్భిణీ స్త్రీలకు ఐరన్ ఫొలిక్ ఆసిడ్ టాబ్లెట్‌లను పంపిణీ చేయాలన్నారు. 6నెలల నుండి 59నెలల వరకు ఐఎఫ్ఏ సిరప్, ఐదు సంవత్సరాల నుండి 9సంవత్సరాల పిల్లలకు ఐఎఫ్ఏ పింక్ కలర్ టాబ్లెట్‌లను అదేవిధంగా 10సంవత్సరాల నుండి 19సంవత్సరాల పిల్లలకు ఐఎఫ్ఏ నీలం రంగు టాబ్లెట్స్ ను ఏడాది పొడవునా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, శిక్షకులు ఇంచార్జ్ డిపిహెచ్ఎన్‌వో మంగమ్మ, ఫార్మసిస్ట్ రామారావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిఈవో అరుణ, జిల్లాలోని ఫార్మాసిస్ట్‌లు పాల్గొన్నారు.

### అసెంబ్లీలో ఉద్యమకారుల గురించి మాట్లాడాలి

### -ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన రామరాజు

*మహబూబాబాద్ టౌన్, మార్చి12,ప్రభాతవార్త:*

రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనం దున ఉద్యమకారులకు ఇచ్చిన హామిల గురించి మాట్లాడాలని తెలంగాణ మలిదశ ఉద్యమనేత



శంతన్ రామరాజు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను కోరారు. ఈ సందర్భంగా బుధవారం సంబందిత వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మేధావుల బలిదానాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను గుర్తించింది కాంగ్రెస్‌పార్టీనే అని మరువొద్దన్నారు. ఉద్యమకారులు ఆందోళన చెందవద్దని ఆరు గ్యారెంటీల్లో చాలా వరకు అమలు చేసిన ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను కూడా నిలుపుకుంటుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ సీట్లలో సైతం ఉద్యమకారులకే పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఏదిఏమైనా తెలంగాణ ఇచ్చిన పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను కూడా తప్పకుండా నెరవేరుస్తుందని ఆకాంక్షించారు.

### గ్రూప్ టూ పరీక్షా ఫలితాలలో మల్లారం వాసి అత్యుత్తమ ప్రతిభ



*తల్లాడ, మార్చి 12, ప్రభాతవార్త*

మంగళవారం వెలువడిన గ్రూప్ టూ పరీక్షా ఫలితాలలో మల్లారం వాసి దుగ్గిదేవర వెంకట్ రాష్ట్ర వ్యాప్త జాబితాలో అత్యుత్తమ ఫలితాన్ని సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల నాయకులు అభినందించారు.

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

*మరిపెడ,మార్చి12,ప్రభాతవార్త:*

పురుషు లతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని మహబూబాబాద్ జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ, మహిళా సాధికారత కేంద్రం అధికారిని కవిత, కోఆర్డినేటర్ మహేశ్వరిలు అన్నారు. బుధవారం మరిపెడ ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంపై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా వారి కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్లే అవకాశాలు ఉంటాయన్నారు.

## నేరాలు-దారుణాలు

### పిల్లల అనాథ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి భానుమతి



*కొత్తగూడెం లీగల్, మార్చి 12 - ప్రభాతవార్త:*

వినాయకపురం, అశ్వరావుపేట మండలంలో ఉన్న అనాధ పిల్లల ఆశ్రమాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన అనాధ పిల్లలకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. రిజిస్టర్స్ సరిగా ఉండకపోవడం ఆశ్రమం పరిసరాలు సౌచాలయాలు సరిగా లేకపోవడం పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ధనుష్కోటి పాల్గొన్నారు.

### బీసీ లైజన్ ఆఫీసర్‌కు సన్మానం



*కొత్తగూడెం టౌన్, మార్చి 12 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో బీసీ లైజన్ ఆఫీసర్గా ఎన్నికైన అవధూత శ్రీధర్ ( ఎస్సీ ఈ అండ్ ఎం )కు జీకే ఓసిపి బిసి అసోసియేషన్ తరపున శాలువకప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం బీసీ లైజన్ ఆఫీసర్లను అపాయింట్ చేసిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమాలు జీకేఓసి మేనేజర్ మురళి, బీసీ సంఘం నాయకులు కాపు కృష్ణ, గోపు కుమారస్వామి, శ్రీనివాసమూర్తి, శ్రీనివాస్, ప్రభాకర్, విజయ్ కుమార్, మాదాసు రవీందర్, మాదాసు శ్రీనివాస్, రాజకుమార్, శ్రీధర్ తదితరులు సన్మానించడం జరిగింది.

### అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన దయానంద్



*తల్లాడ, మార్చి 12, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారయ్య బంజర్ గ్రామంలో ఈశ్వరమ్మ తల్లి గుడి వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకుడు దయానంద్‌కు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దయానంద్‌కు నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపాడు సొసైటి చైర్మన్ తూము వీరభద్రరావు, దుండేటి వీరారెడ్డి, మీర్జామైబు, భూక్యా నాగేశ్వరరావు, గోగుల వెంకటేశ్వరరావు, బాణోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణ ఆదివాసులకు క్షమాపణ చెప్పాలి

**-ఏఎస్‌పీ డిమాండ్**

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:*



భద్రాచలం రాజుపేట కాలనీలో డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో అనంతరం నిరసన చేస్తూ ఎంపీ డీ.కే.అరుణ కు ఏమాత్రం షెడ్యూల్ తెగల మీద అవగాహన లేకుండా అవగాహన రహిత్యంతో పార్లమెంటు సాక్షిగా మైదాన ప్రాంత కర్ణాటక రాష్ట్రంలో ఓసి బిసి కులాలను తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల వాల్మీకి బోయ సంపన్నుల గిరిజనేతర కులాలను షెడ్యూలు తెగల్లో కలపాలని మాట్లాడటం ఆదివాసి సమాజానికి చాలా బాధాకరంగా ఉందని వెంటనే ఎంపీడీకే అరుణ ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ లంబాడీలను ఎరుకలను ఎస్టిలో కలిపి నిజమైన ఎస్టిలకు పొట్టకొడుతూ అన్యాయం చేస్తుందని, చాలక బోయ వాల్మీకి సంపన్నుల కులాలను ఎస్టిలో కలపమ ఉండటం చాలా విడ్డూరంగా ఉందన్నారు.పార్లమెంట్లో మాట్లాడిన మాటలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేదంటే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి బిజెపి నాయకుల ఇల్లు ముట్టడి చేస్తామని అన్నారు.అటువంటి కులాలను కలపాలంటే ఎస్సి, బీసీఓసి కులాలు లేవా ఒక ఎస్టీ దాంట్లోనే కలపాలని ఎందుకు అంత ఆత్రుత అని ప్రశ్నించారు. సాంప్రదాయాలు అభిసరత్తుగా ఆదివాసీ సమాజానికి క్షమాపణ చెప్పానని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రేసు ఆదినారాయణమూర్తి రేసు తిరుపతిరావు కొరస రామచంద్రయ్య కోరం మురళి శ్యామల గోవిందా రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు నిరసన దీక్ష

*బూర్గంపహాడ్, మార్చి 13,ప్రభాతవార్త:*



రెండో రోజున కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా బూర్గంపాడు మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో నిరసన దీక్షను బూర్గంపాడు ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి దీపంగి రమణయ్య మాదిగ ప్రారంభించినారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియామకాలు చేస్తున్నారు ఆ విధంగానే మొదటి నుండి మాదిగల కి రాజ్యాంగ ఫలాలను అందకుండా చేసే దాంట్లో కాంగ్రెస్ పార్టీ పూనుకుంటుంది అదేవిధంగా రేవంత్ రెడ్డి కూడా మోసం చేస్తున్నారు. కావున మాదిగులంతా కూడా ఈ మోసాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మిరియాల నాగేంద్రబాబుమాదిగ , దీపంగి సాంబ మాదిగ, మిరియాల నాగముత్యం మాదిగ ,బరిగల మల్లూరు మాదిగ ,మిరియాల ఏడుకొండలు మాదిగ, ,దానూరి గౌతం మాదిగ, వలదాసు దేవి మాదిగ ,తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ దాసోజ్ శ్రావణ్‌కి ఎమ్మెల్సీ ఇవ్వటం పట్ల మండల బీఆర్ఎస్ నాయకుల హర్షం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



బుధవారం తురుబాక లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ల సమావేశంలో ఆ సంగ మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తెలంగాణా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన తెలంగాణా ఉద్యమ నేత ప్రొఫెసర్ దాసోజు శ్రావణ్‌కి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలుపుతూ బీఆర్ఎస్‌పాలనలోనే బీసీలకు న్యాయం జరుగుతుందని మరోసారి రుజువు అయ్యిందని, కేసీఆర్ బీసీలకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి ఆర్థికంగా బీసీ కులాలను అదుకున్నారని, చట్టసభల్లో సైతం బీసీలకే పదవూలు ఇచ్చారని, దాసోజు శ్రావణ్‌కి ఎమ్మెల్సీ ఇవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు కుమ్మరికుంట సూర్య యాదవ్ మాట్లాడారు.

## ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ

*భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:*



బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అవిర్భవ దినోత్సవం సందర్భంగా ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకురాలు నాదెళ్ల లీలావతి జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంకి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ది సీతా లక్ష్మి మట్లాడుతు 1981 లో మద్రాస్ లో ఐద్వా మొట్ట మొదటి మహాసభ జరిగింది .ఈ మహా సభ 1981 మార్చి 10,11,12 తేదీలలో మూడు రోజుల పాటు మహాసభ జరిగింది. మార్చి 12న అంతర్జాతీయ మహిళా సంఘం ఏర్పటు జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సంఘం గా, పశ్చిమ బెంగాల్ లో ఘనతంత్ర మహిళా సమితి గా వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో సంఘం ఉంది . ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విమోచన నినాదాలుగా అప్పటినుంచి పని చేస్తూ వచ్చింది. ఐద్వా దేశవ్యాప్తంగా పట్టణాల్లోనూ గ్రామాల్లో ఉన్న సాధారణ మహిళల్ని సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఒక బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించడం కర్తవ్యం గా పెట్టుకుంది. ఇది ఎందుకోసం అని అంటే స్త్రీ, పురుషుల అసమానత్వాన్ని తొలగించడం కోసం, అట్లాగే ప్రజాస్వామ్యం సమాన హక్కుల కోసం, సమాజంలో ఉన్న అన్ని రకాల అణిచివేతల్ని తొలగించడం కోసం ఈ సంఘం పనిచేస్తుందని ప్రకటించారు. దేశానికి కొన్ని దశాబ్దాల కిందటే స్వాతంత్రం వచ్చిన భారత రాజ్యాంగంలో స్త్రీ పురుషులకు అనేక హక్కులను ప్రకటించిన ఇప్పటికీ సమస్యలు వెంటాడుతున్నాయి. స్త్రీ పురుషుల మధ్య సమానత్వం లేదు. విద్య వైద్యం ఉపాధి లో ఇంకా స్త్రీల వెనుకబడి ఉన్నారు .సంస్కృతికంగా కూడా స్త్రీలు ఇంకా వెనకబడి ఉన్నారు. చట్టరీత్యా హక్కులున్నా అవేవీ కూడా స్త్రీలకు అందుబాటులో లేవు. వీటికి తోడు అత్యాచారాలు, వరకట్న మరణాలు, కుటుంబంలో హింస బలవంతపు పెళ్లిళ్ల ,బాల్యవివాహాలు ,బహుభార్యత్వం వంటి అనేక సమస్యలు స్త్రీలను వేధిస్తున్నాయి. పేదరికం ఉండనే ఉన్నది. ఈ పరిస్థితుల్లో స్త్రీలు తమకు తాము సంఘటితం కావాలని .,తమొక్కరే కాకుండా ఇతర ప్రజాసంఘాలతో కార్మికులు, రైతుల, యువత, విద్యార్థులు వంటి సాధారణ ప్రజాసంఘాలతో కలిసిమెలిసి పనిచేస్తూ, ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్మించాలని ఆమె మాట్లాడటం జరిగింది.మహిళా సంఘం ఇచ్చే పిలుపులో మీరందరు భాగస్వామ్యము కావాలి అని ఆమె కోరటం జరిగింది.ఈ కార్యక్రమలో జీవన జ్యోతి, జీ నాగలక్ష్మి , ఎం సుబ్బలక్ష్మి ,పీ.దేవి , డి నాగలక్ష్మి ,ఎమ్ కృష్ణ కుమారి, పీ.శాంతి , విజయాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## మహిళలకు రక్షణ కల్పించాలి

**- ఐద్వా మాజీ డివిజన్ అధ్యక్షురాలు కొర్స చిలకమ్మ**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్‌లో బుధవారం అఖిలభారత మహిళా సంఘం 44వ ఆవిర్భవ దినోత్సవ జెండా ఆవిష్కరణ సభ ఐద్వా మండల అధ్యక్షురాలు పూనెం కనకదుర్గ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఐద్వా మాజీ డివిజన్ అధ్యక్షురాలు సిఐటియు మండల కన్వీనర్ కొర్స చిలకమ్మ మాట్లాడుతు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 1981 మార్చి 10, 11, 12 తేదీల్లో అప్పటి మద్రాసు నగరం ఇప్పటి చెన్నై నగరంలో మొట్టమొదటి మహాసభ జరిగింది ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.ఆ మహాసభలోనే ఐద్వా ఏర్పడింది అంతకుముందు అనేక రాష్ట్రాల్లో వివిధ పేర్లతో సంఘం పనిచేస్తూ వచ్చింది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం గా, పశ్చిమ బెంగాల్లో పశ్చిమబంగా గణతంత్ర మహిళా సమితిగా మహారాష్ట్రలో మహిళ సమితిగా అలా కేరళ ,తమిళనాడు పంజాబ్ అంటే అనేక రాష్ట్రాల్లో మహిళా సంఘం ఏర్పడి పనిచేస్తూ వచ్చిన 1981లో జరిగిన మొదటి మహాసభతో అఖిలభారత స్థాయి రూపం తీసుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడింది. మహిళల సమస్య పైన అనేక ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న సంఘం ఏదైనా ఉందంటే అది అఖిల భారత మహిళా సంఘం అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని మహిళల పైన జరుగుతున్న అత్యాచారాలు అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని లేదంటే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐద్వా మండల కార్యదర్శి మిడియం జయ, వాగే రామలక్ష్మి పూనం ఊర్మిళ సంధ్య ఉషారాణి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పాత నారాయణరావుపేట గ్రామము నందు బుధవారం డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు 65 మందికి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. క్యాంపు నందు క్షయ వ్యాధి గురించి సీజనల్ వ్యాధుల గురించి ఇంకా దీర్ఘకాలిక వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఈ ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు అందరూ తమ పనులను 11 లోపటే పూర్తి చేసుకొని ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఎండలో పనికెళ్లినవారు తప్పకుండా ఓఆర్ఎస్ తీసుకోవాలని తెలిపారు. ఇంటిలోనే ఓఆర్ఎస్ ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. ఇంటిలో ఓఆర్ఎస్ తయారు చేసే విధానం ఒక లీటర్ మంచినీటిలో హాఫ్ టీస్పూన్ ఉప్పు మరియు రెండు టేబుల్ స్పూన్ల చక్కెర వేసి కలుపుకోవాలి. చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు అలాగే వృద్ధులు అత్యవసరమైతే తప్ప 11 తర్వాత బయటకు రావద్దు అని సూచించారు. ఈ హెల్త్ క్యాంప్ లో సూపర్వైజర్ సాగర్ ఎం.ఎల్.హెచ్.పి సుప్రియ హెల్త్ అసిస్టెంట్ చలపతి ఇంకా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈ.ఏం.ఆర్.ఐ హెచ్.ఈ.ఆర్.ఎఫ్ సంస్థలో ఉద్యోగ నియామకం

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలోని ఉచిత పార్థివ వాహన సేవలలో అటెండర్‌గా పని చేయటానికి అభ్యర్థుల నుంచి నేరుగా దరఖాస్తులను కోరుతున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం అధికారి భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.7వ తరగతి పాస్/ఫెయిల్, ఏ అనుభవం అవసరం లేదని, అంబులెన్స్ అటెండర్‌గా విధులు నిర్వహించాలని, భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో ఈ నెల 14వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని,ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, 7వ తరగతి పాస్/ఫెయిల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ 2 ఫోటోలు, బ్యాంక్ పాస్ పుస్తకం తీసుకొని ఇంటర్వ్యూ నిర్వహించు ప్రదేశానికి రావలసిందిగా తెలిపారు.మరిన్ని వివరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయ కర్త ప్రణయ్ ఫోన్ నెంబర్ 9121003246కు సంప్రదించగలరు.

## జీఎంను కలిసి మెమోరాండం అందించిన సీఎంవోఏఐ నాయకులు

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం ఎం. షాలేం రాజును కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘ సభ్యులు అందరూ నూతనంగా రిలీజ్ చేసిన కాంట్రాక్ట్ పద్ధతిలో చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీస్ పోస్ట్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పోస్ట్ నియామకలను వ్యతిరేకిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయొద్దని వాటికి సంబంధించిన అధికారులతో భర్తీ చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గారికి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం గారు స్పందిస్తూ ఈ మెమోరాండంను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ అజ్మీర శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు, ట్రెజరర్ వై వి రావు, మరియు అధికారులు బి.రవీందర్, ఎం.వెంకటేశ్వర్లు, బి.శివ కేశవరావు, వి.వి. మధుకర్, వి. శ్రీనివాస్ రావు, వి.ఎస్. శ్యాం ప్రసాద్, బి.మాధవ్, మజ్జి.మురళి, జి.సంఘమిత్ర, రమేష్ మరియు కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంపై సమావేశం

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:



ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు జరిగే ఎల్‌సీడీసీ జాతీయ కుష్ఠ వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమంపై డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ బుధవారం సమీక్షించారు. జిల్లాలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు యూనియన్ సంఘ నాయకులతో మాట్లాడారు. ఆశా వర్కర్లు విధిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇంటింటికీ తిరిగి కుటుంబంలో ఉన్న సభ్యులందరినీ పరీక్షించి అనుమానిత వ్యక్తులను గుర్తించి దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పంపించాల్సిందిగా కోరారు. మన జిల్లాను కుష్ఠ రహిత జిల్లాగా చేయాలని కోరారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ బాలాజీ, ఫిజియోథెరపిస్టు భద్రు, డీపీఎంవో శ్రీనివాస్, హెచ్ఈవో రాంప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ కుమార్‌ను పరామర్శించిన రాఘవ

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:



సీనియర్ రిపోర్టర్ కుమార్ తండ్రి కొద్దిరోజుల క్రితం మరణించారని తెలిసి ఆయన స్వగృహానికి బీఆర్ఎస్ నాయకుడు వనమా రాఘవేందర్‌రావు వెళ్లి ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వనమా రాఘవ వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, రుక్మేందర్ బండారి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూడల కిరణ్, జానీ, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవ



కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:

కొత్తగూడెం పట్టణంలో బుధవారం వనమా రాఘవ విస్తృతంగా పర్యటించారు. ఈ మధ్యకాలంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ తండ్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోటిరెడ్డి భార్య, కూలి లైన్ కు చెందిన ఇడ్లీ బండి సత్యనారాయణ తల్లి మరణించినారు అని తెలిసి వారి కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి, గుండె ధైర్యాన్ని ఇచ్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వనమా రాఘవ వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కాసుల వెంకట్, ఎండీ రజాక్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, అంబుల వేణు, రుక్కుమేందర్ బండారి, వేముల ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, మాదా శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూడల కిరణ్, జానీ, కరాటే శ్రీనివాస్, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని ఆహ్వానించిన ఆరోగ్య మిత్రులు

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:



ఈనెల 23వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రకృతి ఆరోగ్య మహాసభలకు హాజరుకావాలని ఆరోగ్య మిత్రులు ఎస్పీని కోరారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో, ఎస్పీ బి రోహిత్ రాజును, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. 23వ తేదీ ఆదివారం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో, ప్రకృతి ఆరోగ్య మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలలో శారీరక ఆరోగ్యం మానసిక ఆరోగ్యం సామాజిక ఆరోగ్యంతో పాటు ప్రకృతి పర్యావరణ పరిరక్షణపై ప్రముఖ ప్రకృతి కవి జయరాజు, ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్, ప్రత్యూష సుబ్బారావు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ వాసిరెడ్డి రమేష్ బాబు, జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు, నల్లగొండలో సహజ అడవి సృష్టికర్త, దుశ్చర్ల సత్యనారాయణ లు పాల్గొని ప్రసంగిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఎస్పీని కలిసిన సభ వారిలో కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, కో ఆర్డినేటర్ జి. సుగుణారావు, బంగారి శంకర్ లు ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## కార్పొరేట్ ప్రాంతాలకు ప్యానల్ అడ్వకేట్‌గా వెల్లంకి వెంకటేశ్వరరావు

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ దేశంలోని అతిపెద్ద కోల్ మైనింగ్ సంస్థల్లో ఒకటిగా, తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తోంది. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న ఈ ప్రఖ్యాత సంస్థ నూతనంగా కొత్తగూడెం కార్పొరేట్ ప్రాంతాలకు ప్యానల్ అడ్వకేట్‌గా వెల్లంకి వెంకటేశ్వరరావును నియమించడం గర్వకారణం.వెల్లంకి వెంకటేశ్వరరావు కొత్తగూడెం రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో డిగ్రీ పూర్తి చేసి, ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నంలో న్యాయ విద్య అభ్యసించారు. 1992లో కొత్తగూడెం బార్ అసోసియేషన్‌లో అడ్వకేట్‌గా నమోదు అయ్యారు. న్యాయ రంగంలో ఆయనకు విస్తృత అనుభవం ఉండటంతో, సింగరేణి సంస్థకు న్యాయ పరంగా విశిష్ట సేవలు అందించేందుకు ఈ నియామకం ఎంతో మైలురాయిగా నిలవనుంది.సింగరేణి సీ ఎండి డాక్టర్ బలరాం నాయక్, సింగరేణి సమస్త డైరెక్టర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అణగారిన వర్గాల బలమైన గొంతు అద్దంకి దయాకర్

- తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన కృషి మరువలేనిది...

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా అణగారిన వర్గాల సమస్యలపై పోరాడడానికి బలమైన గొంతు శాసనమండలిలో అడుగుపెట్టనున్నదని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను ఎస్సీ కోట నుండి ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం, సోమవారం ఆయన అసెంబ్లీలో నామినేషన్ వేసిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జాతీయ మాల మహానాడు కమిటీ జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ వెళ్ళి అద్దంకి దయాకర్ ను కలిసి అభినందించి తిరిగి వచ్చిన అనంతరం జిల్లా కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు బుధవారం కొత్తగూడెంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు తినిపించుకొని అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, నాయకులు జెట్టి మోహన్, జంజర్ల కృష్ణ ( జె కే ), మాజీ ఎంపీటీసీ కేడం రాము, కాటం ఈశ్వరయ్య, బట్టు శ్రీను, గద్దం కృష్ణ, రామకృష్ణ, గునిగంటి కనకయ్య, వట్టి నారాయణ, బల్లెం జయరాజు, పురుషోత్తం, చుంచుపల్లి మండల అధ్యక్షులు తోకల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు సాగు చేసుకునే వెంగళరావు ప్రాజెక్టు అలుగు తెగిపోవడం బాధాకరం

**- వెంగల్ రావు ప్రాజెక్టు అలుగు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి**

**- ఈనెల 17వ తేదీన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ప్రాజెక్ట్ సందర్శన**

**- మాజీ మంత్రి జలగం ప్రసాదరావు**

చంద్రుగొండ ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ గిరిజన ప్రాంతంలోని జలగం వెంగళరావు సాగునీటి ప్రాజెక్ట్‌ను మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు బుధవారం పరిశీలించారు. సీతయిగూడెం గ్రామ శివారులోని అలుగు తెగిన వెంగళ ప్రాజెక్ట్‌ను పరిశీలించి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు అధికంగా సాగు చేసుకునే ప్రాజెక్టు అలుగు తెగిపోవడం బాధాకరమన్నారు. పాలకులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించి తెగిన అలుగును వెంటనే నిర్మించాలన్నారు. ఈ ప్రాంతంలో గిరిజన రైతులు పడుతున్న ఇబ్బందులను జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ నెల 17వ తేదీన కమిషన్ బాధ్యులు



హుస్సేన్ నాయక్ వచ్చి తెగిన వెంగళరావు ప్రాజెక్టు, అశ్వరావుపేటలోని పెద్దవాగు ప్రాజెక్టులను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలకు అతీతంగా తెగిన ప్రాజెక్టుల నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కొనకండ్ల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దారా వెంకటేశ్వరరావు, సంగోడి రాఘవులు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సీనియర్ నాయకులు మేడ మోహన్ రావు, గాదె లింగయ్య, పాండ్ల అంజన్ రావు, సిపిఐ మండల కార్యదర్శి బొర్ర కేశవులు, ఆయకట్టు రైతులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు చంద్రగొండ మండలానికి ఇవ్వాలి: సిపిఎం

**- మండలంలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి**

**- సీతారామ ప్రాజెక్టు కెనాల్ వద్ద సిపిఎం నాయకులు నిరసన**

చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ మండలం లో ఉన్న ప్రతి ఎకరాకు సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారులో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కెనాలును సిపిఎం మండల పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఈ మండలానికి చెందిన రైతులకు కూడా సాగునీరిందించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 20 సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. దాని ఫలితంగానే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రాజెక్టు పేరు మార్చి సీతారామ ప్రాజెక్టు గా నామకరణం చేసి ఈ ప్రాంతం మీదుగా కాలువ నిర్మించడం జరిగిందన్నారు. ఈ కాలవ నిర్మాణం కోసం మూడు మండలాల రైతులు తమ పంట పొలాలను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మూడు మండలాలకు నీళ్లు ఇవ్వకుండా తీసుకెళ్లడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికే రైతాంగం సరైన వర్షాభావ పరిస్థితులు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని. ఇప్పటికైనా రాష్ట్ర



ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి డిస్ట్రిబ్యూషన్ కాలువలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతం రైతులందరికీ సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి ప్రభుత్వంపై దశలవారి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పెద్దిని వేణు, మండల పార్టీ కమిటీ సభ్యులు ఐలూరి రామిరెడ్డి, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, రాయి రాజా, ఎస్కే నాగుల్ మీరా, గోగుల తిరుమలరావు, చల్లపల్లి రాజా, చల్లా కృష్ణయ్య, దాసరి సీతారాములు, హనుమంతరావు, గుర్రం ప్రతాప్, బన్నె వెంకటేశ్వర్లు, బాలికుంట, గుర్రాయిగూడెం, గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

**- మద్యం సీసాలో పురుగుల మందు కలిపి**

**- కేసును చేదించిన పాల్వంచ పోలీసులు**

**- విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ**

పాల్వంచ క్రైం, మార్చి 12 – ప్రభాతవార్త:

వివాహేతర సంబంధమే ఈ దారుణానికి కారణమైంది. తమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించిన భార్య, ఆమె ప్రియుడు ఇద్దరు కలిసి కడతేర్చేశారు. ఎవరికీ తెలియదు.. ఎవరూ గుర్తించలేరు అనుకొని మద్యంలో పురుగుల మందు కలిపి ఇవ్వడం, అది సేవించిన మృతుడు చికిత్స పొందుతూ మృతి చెందడం.. కల్తీ మద్యం సేవించడం వల్లనే ఇది జరిగిందని అందరినీ నమ్మబలికించారు.. కానీ అసలు విషయం బయటపడింది. అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు. తాళి కట్టిన భార్యే తన భర్తను హత్య చేయించిందని తెలిసిన వారంతా నిర్ఘాంతపోయారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ మీడియా ముందు వెల్లడించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పేటచెరువు గ్రామానికి చెందిన మృతుడు పుట్టల నరేష్ (33) మద్యానికి బానిసయ్యాడు. అతని భార్య రజిత తనకు వరుసకు బావ అయిన పినపాక మండలం ఉప్పాక గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ గద్దల సాంబశివరావుతో వివాహేతర సంబంధం కలిగి ఉంది. అయితే తమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని, ఎలాగైనా సరే అడ్డు తొలగించుకోవాలని మంచి సమయం కోసం వారిద్దరు ఎదురు చూస్తున్నారు. ఈ నేపద్యంలో ఈనెల 10వ తేదీన మృతుడు తన భార్యతో కలిసి బూర్గంపాడు మండలంలోని సారపాకలో ఉన్న తమ బంధువుల ఇంటికి ఫంక్షన్ నిమిత్తం వెళ్లారు. ప్రధాన నిందితుడైన గద్దల సాంబశివరావు తన స్నేహితుడు ములుగ జిల్లా



వెంకటాపురం గ్రామానికి చెందిన నరేష్‌తోకలిసి అదే ఫంక్షన్‌కు వచ్చాడు. అనుకున్నట్లుగానే ఓ మద్యం బాటిల్ తీసుకొని అందులో పురుగుల మందు కలిపి నరేష్‌తో మృతుడికి ఇవ్వాల్సిందిగా సాంబశివరావు చెప్పాడు. అలాగునే మృతుడికి నరేష్ ఆ మద్యం సీసాను ఇచ్చాడు. వారు ఫంక్షన్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత ఆ సీసాలో ఉన్న మద్యం సేవించగా తీవ్ర అస్వస్థతకు గురై ఫిబ్రవరి 11వ తేదీన మృతి చెందాడు. కల్తీ మద్యం సేవించడం వల్లనే ఇది జరిగిందని అందరూ అనుకున్నారు. అదేరోజు దహన సంస్కారాలు కూడా చేసేశారు. అంత్యక్రియలకు వచ్చిన మృతుడి బావ 11వ తేదీన మృతుడు సేవించిన సీసాలో మిగిలిపోయిన మద్యాన్ని తాగగా అతను కూడా అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అనుమానం వచ్చిన మృతుడి తల్లి ఈ నెల 17వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసి తన కుమారుడి మృతిపై అనుమానం ఉందని చెప్పడంతో పోలీసులు పూడ్చిపెట్టిన మృతదేహాన్ని బయటికి తీయించి పోస్టుమార్టం నిర్వహించారు. శాస్త్రీయ ఆధారాల ప్రకారం పోలీసులు విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపట్టగా అసలు విషయం బయటపడింది. ఈ కేసుతో సంబంధం ఉన్న మృతుడి భార్య రజితతో పాటు ఆమె ప్రియుడు సాంబశివరావు, అతని స్నేహితుడు నరేష్‌లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో సీఐ సతీష్, ఎస్సై సుమన్‌లు పాల్గొన్నారు.




# రామాలయ నిర్మాణానికి రూ.35 వేల విరాళం

**- లయన్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు సహకారంతో**

చంద్రుగొండ ప్రభాతవార్త :



మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి దాతలు రూ 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. బుధవారం తిప్పనపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న రామాలయాన్ని కొత్తగూడెం లయన్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణానికి చెందిన పబ్బతి శశికిరణ్ రూ 10016 రూపాయలు ఆకుల శ్రీనివాసరావు సాయి అంజన మోటార్స్ రూ 10116 రూపాయలు, పల్లపోతు శ్రీనివాస్ రూ 15,000 రూపాయలు గుడి నిర్మాణానికి విరాళాలు అందజేశారు. ఈ విరాళాలను పూర్ణచంద్రరావు చేతుల మీదుగా ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ లంక నరసింహరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో గుడి బడి తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఆలయ నిర్మాణాలు చేపట్టడం ద్వారా ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొంది. శాంతి మార్గంలో నడుస్తారని. అలాగే చెడు వెసనాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యం కల్పించాలి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 – ప్రభాతవార్త:



ఎర్రటి ఎండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించి వారి ప్రాణాలను కాపాడాలని బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలి ప్రదేశాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువైతున్న సందర్భంగా అధికారులు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ , మజ్జిగ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. మార్చి నెలలోనే ఎండలో పనిచేసేందుకు కూలీలు ఇబ్బంది పడుతూ ఎండ దెబ్బకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం షెడ్యూల్ రేటును రూ.300లు క్యూబిక్ మీటర్ కి ఇచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుమలాపురం సత్యనారాయణ, రావుల రాము, రమేష్, మీనా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 – ప్రభాతవార్త:



మండలం లోని హేమచంద్రపురం గ్రామ శివారులో నిర్మానుష ప్రాంతంలో ఒక రూములో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 80 క్వింటాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను కలిసిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు పోలు రాజు

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కు కృతజ్ఞతలు



**ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారు ములుగు జిల్లా పర్యటన సందర్భంగా టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పో గాలురాజు గారి ఆధ్వర్యంలో గవర్నర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీమతి మేడి చైతన్య, శ్రీ టి. ప్రదీప్ ఉపాధ్యక్షులు, శ్రీమతి పి .శ్రీవాణి జాయింట్ సెక్రెటరీ మరియు అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎనగందుల సునీత మరియు పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షులు శ్రీ పిట్టల రవి గారు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా పోలురాజు మాట్లాడుతూ తాము కోరగానే జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పందించి వెంటనే మాకు గవర్నర్ ను కలిసేందుకు అనుమతించినందుకు ఆయనకు సంఘపక్షనా కృతజ్ఞత తెలియజేస్తున్నట్లు పోలు రాజు పేర్కొన్నారు.

# బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి

పసర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బుధవారం సిపిఎం పార్టీ పసర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పసరలో బస్టాండ్ నిర్మించాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, 163 వ జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ భూమిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ నిర్మించాలని నినాదాలు చేశారు అనంతరం సత్తిబాబు మల్లారెడ్డి మాట్లాడుతూ,పసర గ్రామం 50 గ్రామాలకు కేంద్రంగా ఉందని అన్నారు . మారుమూల గ్రామాల ప్రజలకు బస్టాండ్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికులు బస్టాండు లేకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డుపై గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ మధ్యకాలంలో లక్నవరం మేడారం మల్లూరు పర్యాటక కేంద్రాలకు ప్రయాణికుల రాకపోకలు బాగా పెరిగాయని అన్నారు . గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయాణికుల సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క చొరవ తీసుకొని బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, ఖ్యాతం సూర్యనారాయణ ,పిట్టల అరుణ్, సిరిపల్లి జీవన్, ,మంచాల కవిత, కందుల రాజేశ్వరి, శాఖ కార్యదర్శి జిట్టబోయిన రమేష్, శ్రీరామోజు సువర్ణ, గొర్ల శ్రీనివాస్, సంకినేని రాజేశ్వరి, సుష్మ, స్రవంతి, అచ్చమ్మ, కైక ,ఉదయ్, ప్రేమ్, ప్రభాకర్, మొగిలి ,తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను వెంటనే అమలుచేయాలి

మధిరరూరల్, మార్చి 12, ప్రభాతవార్త:



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను వెంటనే అమలుచేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. బుధవారం మడుపల్లి సీపీఐ కార్యాలయంలో రైతుసంఘం మూడో మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పెట్టుబడులతో రైతులకు కనీస గిట్టుబాటు ధర అందకపోవడంతో నష్టాల్లో కూరుకుపోయి రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన రైతు పోరాటమే ఉదాహరణ అన్నారు. నల్లచట్టాలను అమలుచేయకుండా రైతుల పోరాటాల ద్వారా నిలిపివేయగలిగామని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించటం వల్లనే ఓడిపోయిందని, రైతులను ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రైతులు సంఘటితమై రైతుసంఘం ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. వైరాలో నిర్వహించే రైతుసంఘం జిల్లా మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి, మండల కార్యదర్శి ఒట్ల కొండలరావు, జిల్లా సమితీ సభ్యులు ఎంఏ.రహీం, పెరుమాళ్లపల్లి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

మధిరరూరల్, మార్చి 12, ప్రభాతవార్త:



మధిర పట్టణం నుంచి ఆత్కూరు వరకు కుంటబీడు బైపాస్ రోడ్డు పనులను బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు పరిశీలించారు. మధిర నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పలు అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ రోడ్డు నిర్మాణానికి రూ.1.20కోట్లు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఆత్కూరు గ్రామం నుంచి నేరుగా మధిర రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంతాలకు వెళ్లేందుకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

# దామెర వాయి నుంచి మంగపేటకు రోడ్డేది,,,?

**.తాడ్వాయిప్రభాతవార్త(మార్చి12)**మారుమూల గ్రామాలకు రోడ్లనిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం పదేపదే చెబుతుంది. కాని సంబందిత శాఖ అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదనె ఆరోపనలు వర్తున్నాయి. మండలంలోని దామెరవాయి నుంచికోత్తూరు, కోమటిపెల్లి మంగపేటకు సరైన రోడ్డులేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అనునిత్యం కాటాపురం మీదుగా ఖమ్మంజిల్లాలోని కరకగూడెం, అనంతారం, గొల్లగూడెం, చొప్పాలు, ములుగు జిల్లాలోని పలు మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు కొత్తూరూ కోమటిపెల్లి, మంగపేటకు ప్రయనిస్తున్నారు. రోడ్డుపై గుంతలు పడ్డాయి.కంకర రాళ్లతేలాయి నరకప్రాయంగా మారింది. ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈరోడ్డుపరిస్తితిని పరశీలించాలని కోరు తున్నారు. ఎన్నో ఏండ్లుగా ఈరోడ్డును పాలకులు, మంత్రులు పట్టించు కోలేదు. నిత్యంప్రయణికుల రద్దీతొ ఉంటుంది. దామెరవాయి నుంచి కొత్తూరు దాక 5 కిలోమీటర్లు రోడ్డుపనులు నిలిచిపోయాయి. ఈబిట్ రోడ్డును బాగు చేసినట్లు యితె ప్రయణికులకు సౌకర్యంగా ఉంటుంది. రోడ్డు సౌకర్యం లేక వాహనాలు వెల్లడం లేదని,ప్రయణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుబాగా లేక తాడ్వాయి మీదనుంచి చుట్టుతిరిగి పోతున్నామని ప్రయణికులు అంటున్నారు. అయిదు కిలోమీటర్లు రోడ్డును పట్టించుకోని బాగు చేసినట్లుయిచె,అనేక గ్రామాల సైతులకు వీలు కలుగు తుందంటున్నారు .




# నేడు తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం మండల మహాసభ జయప్రదం చేయండి

**- ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల**

బోనకల్, ప్రభాత వార్త :



ఈ నెల 13న గోవిందాపురం (ఎల్) గ్రామంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు ఖిఖితమ్మారపు బ.ˇ (దˇ యˇ ు ఖి ఖి ప్రాంగణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం 3వ మండల మహాసభ జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు కోరారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐకేఎస్ మండల మహసభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల మాట్లాడుతూ...దేశంలో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ కాలం పాటు ఎన్నో పోరాటాలు చేసిన సంఘం ఏఐకెఎస్ మాత్రమేనన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు వ్యవసాయం పై చిన్నచూపుతో ఉన్నారని, వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లుకు కట్ట పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కావునా దేశవ్యాప్తంగా స్వామినాధన్ కమీషన్ సిపార్సులు అమలు చేయాలని ఏఐకేఎస్ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల అనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందాపురం (ఎల్) లో జరిగే మహాసభలో పెద్ద ఎత్తున రైతులు ప్రతినిధులుగా పాల్గొని మహసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పారుపల్లి నరసింహారావు ఏలూరు పూర్ణచంద్రరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం మండల మహాసభ జయప్రదం చేయండి. ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల బోనకల్, ప్రభాత వార్త : ఈ నెల 13న గోవిందాపురం (ఎల్) గ్రామంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు ఖిఖితమ్మారపు భద్రయ్యఖిఖి ప్రాంగణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం 3వ మండల మహాసభ జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు కోరారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐకేఎస్ మండల మహసభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల మాట్లాడుతూ...దేశంలో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ కాలం పాటు ఎన్నో పోరాటాలు చేసిన సంఘం ఏఐకెఎస్ మాత్రమేనన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు వ్యవసాయం పై చిన్నచూపుతో ఉన్నారని, వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లుకు కట్ట పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కావునా దేశవ్యాప్తంగా స్వామినాధన్ కమీషన్ సిపార్సులు అమలు చేయాలని ఏఐకేఎస్ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల అనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందాపురం (ఎల్) లో జరిగే మహాసభలో పెద్ద ఎత్తున రైతులు ప్రతినిధులుగా పాల్గొని మహసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పారుపల్లి నరసింహారావు ఏలూరు పూర్ణచంద్రరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో పాపం వృద్ధులు

-బడుగులపై బ్రహ్మాస్త్రం
-ఆత్మాభిమానంతో నడుపుకుంటున్న షాపు కూల్చివేత
-రోడ్డు మీద పడ్డ దిక్కులేని వృద్ధ దంపతులు
-నిలువ నీడ కల్పించాలని వేడుకోలు
-వసతి సౌకర్యం కోసం అగచాట్లు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :





ఏడు పదుల వయస్సు దాటిన వృద్ధ దంపతులు...! ఎవరి మీద ఆధారపడవద్దనే మహాసంకల్పం...! కూలీ చేయాలంటే అడ్డు వస్తున్న ఆత్మాభిమానం...! చిన్న పాన్‌షాపు పెట్టుకొని పూటలెల్లదీసుకుంటున్న వైనం ...! ఇంత నిరుపేద వృద్ధులు ఏం చేస్తారన్న ధీమానో .. లేదా ఏం చేసినా అడిగివారు లేరని అహంకారమో తెలియదు ...! ఫుట్‌పాతులను, ప్రభుత్వ భూములను,రోడ్డు మీదకు వచ్చేలా బడ్డీ కొట్లు ఏర్పాటు చేసుకుని ఇతరులకు అద్దెకు ఇచ్చి లక్షలకు పడగలెత్తుతున్న బడాబాబులపై అధికారుల చట్టాలు, నియమ నిబంధనలు అడ్డు రావు ...! కానీ ఇటువంటి బడుగులపై ఈ అధికారుల బ్రహ్మాస్త్రం అంటూ ఒక్కసారిగా స్థానికులు ఆగ్రహావేశాలకు గురయ్యారు...! రోడ్డు మీద పడ్డ వృద్ధ ఆవేదన పలువురును కన్నీటి పర్యంతానికి గురి చేసింది ..! ప్రస్తుతం వారి ఆవేదన వర్ణనాతీతం... వివరాలలోకి వెళితే ...

బొల్లా పూర్ణచంద్రరావు -లక్ష్మి అనే వృద్ధ దంపతులు గత 40 సంవత్సరాల నుంచి భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల వద్ద గల శ్రీసాయిబాబా వారి గుడి దగ్గర ఒక పాకను నిర్మించుకుని అందులో చిన్న పాన్‌షాపును పెట్టుకుని కూల్‌డ్రింక్స్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆ కూల్‌డ్రింక్‌లు సైతం సీజన్‌లోనే అమ్ముడు పోతాయి. మిగతా రెండు సీజన్‌లో పూటలెల్లదీసుకోవడం కష్టభరితం. వారు పడ్డ కష్టం, కాలం వెళ్ళదీసుకోవడానికి చేసిన అప్పులు తీర్చుకునేందుకు సమయం ఆసన్నం అయ్యింది... ఎండా కాలం రానే వచ్చింది... ఇక మన గిరాకీకు డోకా లేదని ఆ వృద్ధ దంపతులు ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆశలు అడియాశలు అయ్యాయి. వారు వ్యాపారం చేసుకునే ప్రదేశంలో మరుగుదొడ్లు నిర్మించాలని అధికార యంత్రాంగం నిర్ణయించుకుంది. ఆ వృద్ధ దంపతులపై హుకుం జారీ చేస్తూ నిర్ధాక్ష్యణంగా ఆ పాన్‌షాపును కూలకొట్టింది. ఆ వృద్ధ దంపతులకు నిలువ నీడ లేకుండా చేసింది. సరిగ్గా నడవలేని స్థితిలో ఉన్న ఆ వృద్ధ దంపతులు చివరిగా వాళ్ళు అధికార యంత్రాంగాన్ని దూషించకుండా మాకు కనీసం నిలువ నీడ కల్పించండయ్యా మహాప్రభూ అంటూ చేతులెత్తి, దండం పెట్టి వేడుకున్నారు.

ఇది చూసినా స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. భద్రాచలం ఏజెన్సీలో అధికారులు దృష్టి సారించాలంటూ ఎన్నో ప్రభుత్వ భూములపై జరిగిన అవకతవకాలను వెలుగులోకి తీసుకుని రావచ్చు. అంతెందుకు 1/70 చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుని ఆ ప్రదేశాల్లో ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలు, కార్యక్రమాలు తలపెట్టవచ్చు. అయినా బడుగులపై బ్రహ్మాస్త్రం సంధిస్తూ ఇలా వృద్ధ దంపతులను రోడ్డు మీదకు లాగడం ఏ మాత్రం సమంజసం కాదని, వారికితగిన న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# భక్తుల కొంగు బంగారం

-సంతాన వేణుగోపాలస్వామి
-రేపు హోలీ రోజు స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం
-ముస్తాబైన ఆలయం

బూర్గంపహాడ్ మార్చి 13, ప్రభాతవార్త:





భక్తుల కొంగు బంగారమైన శ్రీరుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి తిరుకళ్యాణ మహోత్సవాన్ని ఈ నెల 14న నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది హోలీ పండుగ రోజున స్వామికి కళ్యాణాన్ని చేపడ్తారు. భద్రాద్రి క్షేత్రానికి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఇరవెండి (విరీవెండి) గ్రామంలో శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. గ్రామానికి కిలో మీటర్ దూరంలోని గుట్టపై ఉన్న వేణుగోపాలస్వామి ఆలయం 1400 ఏండ్ల క్రిందట చోళులు, గణపతిరాజుల మధ్యకాలంలో వెలసినట్లు పూర్వీకులు చెబుతున్నారు. నాడు చోళ రాజులు భక్తి శ్రద్ధలతో స్వామి వారికి పూజా కార్యక్రమాలు, కళ్యాణాలు నిర్వహించే వారు. పూజాల్లో భాగంగా స్వామివారికి విరిసిన వెండి పుష్పాలతో పూజలు చేయడంతో ఈ గ్రామం విరీవెండిగా ఏర్పడింది. కాలా క్రమేనా ఇరవెండిగా పేరు సంతరించుకొంది. అప్పట్లో దేవాలయాల ఆలయ అలానా పాలనా రాజుల ఏటుబడిలో ఉండటం వల్ల పూజా కార్యక్రమాలు బాగా జరిగేవి, ఆనాటి నుండి ప్రతి హోలీ పర్వదినాన్న ఆ ఆలయంలో స్వామి వారికి తిరుకళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. రేపు జరిగే స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం అభిజత్ లగ్నంలో 12గంటల 06 నిమిషాలకు స్వామి వారికి కళ్యాణం నిర్వహిస్తారు.

కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి......
-దేవస్థానం కమిటీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ

సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం కమిటీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ అన్నారు. ఉదయం 4 గంటలకు మేల్కోల్పు సేవలు, 5గంటలకు అభిషేకం, 6గంటలకు ఆర్జీత సేవలు, బాలబోగం, 7గంటలకు యాగశాలలో పూజలు, ఆంకురార్పన కార్యక్రమాలు నిర్వహిచన్నట్లు తెలిపారు. 9గంటల నుంచి 10 గంటల వరకు డోలారోహణము, 10 నుండి 10:30 గంటల వరకు ధ్వజారోహణము,గరుడ ముద్దలు, 10:30 నుండి 11గంటల వరకు ఎదుర్కోలు ఉత్సవాలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మహోత్సవ నిర్వహించున్నట్లు పేర్కొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.



# సబ్ జైల్ ను తనిఖీ చేసిన జైళ్ళ శాఖ డిఐజి

-రిమాండ్ ఖైదీ పరారీపై విచారణ చేసిన డిఐజి
-ముగ్గురు పై సస్పెన్షన్‌కు రంగం సిద్ధం?

సత్తుపల్లి మార్చి 12 ప్రభాతవార్త :



సత్తుపల్లి సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పెంద్ర రమేష్ పోలీసులు కళ్ళు కప్పి మంగళవారం ఉదయం పరారైన సంఘటనపై వరంగల్ జైళ్ళ శాఖ డీఐజీ ఎం సంపత్ బుధవారం సత్తుపల్లి సబ్ జైలును తనిఖీ చేశారు. రిమాండ్ లో ఉన్న ఖైదీ సబ్ జైలు బయట శుభ్రం చేయిస్తుండగా ఖైదీ ఎలా తప్పించికెళ్లాడు దీనికి బాధ్యులు అయినా వారిపై తగిన చర్యలు తీసుకోవడానికి డిఐజి సంపత్ లోతుగా విచారణ చేసినట్లు తెలిసింది. రిమాండ్ ఖైదీ జైలు బయటికి వచ్చిన కొద్దిసేపటికి ఇద్దరూ కానిస్టేబుల్ కళ్ళుగప్పి ఖైదీ జైలు గోడ మరియు ఏసీ పి కార్యాలయం మధ్య నుండి చెట్లు మధ్యలో ఖైదీ అర్బన్ పార్కులోకి పరారై తప్పించి కెళ్లిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించింది.వార్త దినపత్రికలో సత్తుపల్లి జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరారు అనే శీర్షికను ప్రచురించడంతో జైళ్ళ శాఖ డీఐజీ సంపత్ స్పందించి సబ్ జైలును పరిశీలించడానికి రావడం జరిగింది. జైలు ఆవరణ మొత్తం డీఐజీ సంపత్ కలియతిరిగి ఖైదీ పారిపోవటానికి గల పరిస్థితులను లోతుగా విచారణ జరిపినట్లు తెలిసింది. రిమాండ్ ఖైదీ పరారీ పట్ల అజాగ్రత్తగా వ్యవహరించిన ముగ్గురు అధికారులపై సస్పెన్షన్ వేటు వేయటానికి డీఐజీ సంపత్ రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈయన వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా జై ళ్ళ శాఖ అధికారి జి వెంకటేశ్వర్లు జైలు సిబ్బంది ఉన్నారు.

# కృత్రిమ మేధస్సు విద్యాబోధన ఉపయోగం

బూర్గంపహాడ్, మార్చి 13,ప్రభాతవార్త:



చదువులో వెనుకబడ్డ పిల్లలకు కృత్రిమ మేధస్సుతో విద్యాబోధన చేయడం పిల్లలకు ఎంతో ఉపకరిస్తుందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సారపాక లోని గాంధీనగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధస్సుతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న తరగతులను బుధవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చదువులో వెనుకపడ్డ పిల్లలను గుర్తించి విద్యార్థుల అభ్యాసన మెరుగుపడడానికి మరియు విద్యార్థుల స్థాయిని అంచనా వేయడానికి ఇది ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. అలాగే అభ్యాస కృత్యాలు ప్రతి విద్యార్థికి నిర్వహించడం వలన విద్యాభ్యాసం పట్ల పిల్లలలో మరింత ఉత్సాహం పెంపొందించవచ్చని, కఠినమైన పదాలు కాకుండా చిన్న తరగతుల వారికి ఇంగ్లీషులో చిత్రాల ద్వారా కృత్యాలు నేర్పడం, గేమ్స్ మరియు లెసన్స్ సంబంధించిన వర్క్ బుక్ లాంటివి చిన్న చిన్న పదాలు అర్థమయ్యేలా నేర్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బూర్గం పహాడ్ మండలంలోని అంజనాపురం ,మొరంపల్లి బంజర, బూర్గంపహాడ్, నాగినేని ప్రోలు, సారపాక లోని గాంధీనగర్ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారని ఎంఈఓ ఎదు సింహరాజు, ప్రాజెక్ట్ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఫ్యాకల్టీలు లక్ష్మీ ప్రసన్న, గోపాలరావు, శ్రీనివాసరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పంట సాగు చేస్తున్నానని, ఎకరానికి అసాధారణమైన పుచ్చకాయ దిగుబడి వస్తుందని, కలకత్తా వారు అందించే ఈ మ్యాక్స్ విత్తనం ద్వారా ఈ పంట సాగు చేస్తున్నానని మార్కెటింగ్ సౌకర్యం కూడా కలకత్తా వారే కొనుగోలు చేస్తారని, 70 రోజులలో జాగ్రత్తగా కాపాడుకుంటే పంట చేతికి వస్తుందని, ఎకరానికి 25 టన్నుల పుచ్చకాయ దిగుబడి వస్తుందని అలాగే పొన్నుస్వామి సేంద్రియ ఎరువులతో పండించే మిరప తోట నాలుగు ఎకరాల వరకు చేస్తున్నానని ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని పిఓకి తెలిపారు. ఎటువంటి హానికరం లేకుండా ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్న లక్ష్మారెడ్డిని గిరిజన రైతులు ఆదర్శంగా తీసుకొని సేంద్రియ పంటలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ ఉదయభాస్కర్, హార్టికల్చర్ అధికారి వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల భయాన్ని జయించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు**

**పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు**

**పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్దతులపై అవగాహన కలిపించిన కలెక్టర్**



**ఖమ్మం, మార్చి12, ప్రభాతవార్త:**
పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష ్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు. కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాల పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష ్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాల న్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామ న్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నం దున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యా ర్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుక బడిన విద్యార్థులుకు సహకారం అందిం చాలన్నారు. జిల్లాలో విద్యా ర్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకు నేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్స హిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితా లను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమ శేఖరశర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతుల ఏర్పాటు**

**పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మార్చి 12, ప్రభాతవార్త :**
మౌలిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులను పంపించి ప్రతిపాదనలు సిద్ధం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

# 22న ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు

**జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి చంద్ర శేఖర్‌రావు**

**ఖమ్మం, మార్చి 12, ప్రభాతవార్త**
మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం. 4/2024 ను 13 నవంబర్, 2024 న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేనో/ టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు https://khammam.dcourts.gov.in వెబ్ సైట్ ద్వారా తమ హల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ కాగ్నిజెంట్ కు ఇద్దరు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 12, ప్రభాతవార్త**



ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్కు తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ దశలలో నిర్వహించిన అర్హత పరీక్షలలో తమ కళాశాలకు చెందిన ఆర్. నితిన్, ఆర్. మృధిని అత్యంత ప్రతిభను కనబరచి ఉద్యోగాలను సాధించారని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్ ద్వారా 45 మంది ఎంపిక చేయ్యగా, హెచ్. ఆర్. రౌండ్కు 4 గురు అర్హత సాధించారని, వీరిలో ఇద్దరు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 4 లక్షల నుండి 6.75 లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరుఓసీలో ప్రైవేటు లోడర్, టిప్పర్లను ఉపసంహరించుకోవాలి

**- ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని మణుగూరుఓసీలో ప్రవేశపెట్టనున్న ప్రైవేట్ లోడర్, టిప్పర్లను ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన బుధవారం ఏఐటీయూసీ నాయకులతో కలిసి మణుగూరుఓసీ, ఏరియా ఆస్పత్రి వద్ద జరిగిన ఫిట్ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో ప్రైవేటీకరణను ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందన్నారు. మణుగూరు ఓసీలో ప్రైవేట్ లోడర్, టిప్పర్ల పనులను సింగరేణి ఉద్యోగులతోనే చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం మణుగూరుఓసీ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లుకు మెమోరాండం అందజేశారు. ఈ సమావేశంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మల్లెల వెంకటరమణ, నర్సయ్య, ఆఫీస్ బేరర్లు ఆవుల నాగరాజు, ఆదెర్ల సురేందర్, ఫిట్ సెక్రెటరీ సాయిప్రకాష్‌చారి, కె.పద్మావతి, సెంట్రల్‌కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్, చొప్ప సుధాకర్, రామారావు, జి.రవికుమార్, కంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళా సొసైటీ ఇసుక ర్యాంపులను పునఃప్రారంభించాలి

**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోలం హరిశంకర్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :



ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు మండలంలో ఆదివాసీ మహిళా సొసైటీ ఇసుక ర్యాంపులను తక్షణమే పునఃప్రారంభించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ ప్రజల ఉపాధిని దెబ్బకొట్టేందుకు ఇసుక ర్యాంప్‌లను నిలిపివేసి ప్రజాపాలకులు రైజింగ్ కాంట్రాక్టర్లతో బేరసారాలకు తెరలేపారని అన్నారు. ఆదివాసీ సమాజాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఆలోచన ప్రజా పాలకులకు ఉంటే రైజింగ్ కాంట్రాక్టర్ విధానం లేకుండా ప్రతి గిరిజన మహిళా సొసైటీ ఇసుక ర్యాంప్‌కు ముందస్తుగా ఆర్థిక పెట్టుబడి నిధులు ప్రభుత్వం ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్‌ప్రభుత్వం ఆదివాసీ మహిళా ఇసుక సొసైటీలను ప్రారంభించకపోతే ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు మడి రమేష్, కంగాల ప్రవీణ్, గొగ్గెల కోటి, గన్నెబోయిన రాము, మడకం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అథ్లెటిక్ క్రీడాకారున్ని ఘనంగా సన్మానించిన నేతాజీ వాకర్స్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :



కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరులో మార్చి 4 నుంచి 9వరకు మాస్టర్స్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎంఎఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 100మీటర్ల రన్నింగ్ విభాగంలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించిన ఆపక సతీష్‌ను మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ టీమ్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాకర్స్ టీమ్ సభ్యులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రావులపల్లి రామ్మూర్తి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్‌లు మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో ఎంఎఎఫ్ఐ క్రీడాపోటీల్లో సతీష్ వేలాదిమందితో పోటీ పడి మూడవస్థానంలో కాంస్య పతకం సాధించడం గర్వంగా ఉందని, భవిష్యత్‌లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిభగల యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా మన అందరి బాధ్యత అని, సతీష్‌కు నేతాజీ వాకర్స్ టీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ టీమ్ సభ్యులు సామా శ్రీనివాసరెడ్డి, వడ్డానం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, శంకర్‌రెడ్డి, వాగబోయిన నాగేశ్వరరావు, శంకర్, వంగా సంతోష్, కాంపాటి ప్రసాద్, కొరిమిల్ల శ్రీనివాస్, కనుకు రమేష్, ఆర్.సుమన్, రామిరెడ్డి, అలవాల రాంబాబు, అమర కిరణ్, కాంట్రాక్టర్ రామకృష్ణ, బాబూరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థాయిని మించి మాట్లాడితే ఊరుకునేది లేదు ఖబర్దార్

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని విమర్శించే స్థాయి తాతా మధుకు లేదు**

**- కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

కరకగూడెం, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర దళిత ఉప ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ని అసభ్యపదజాలం వాడుతూ సిగ్గు లజ్జ ఉందా అని అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు మాటలు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ హెచ్చరించారు. కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ కారు పార్టీనేనని, భూకుంభకోణాలు పథకాల పేరిట వందలకోట్ల దోపిడీ, వ్యవసాయక్షేత్రాలు, ఫార్మహౌజ్ నిర్మాణాలు, విదేశాల్లో విల్లాలుఖరీదైన బంగ్లాలు లిక్కర్ వ్యాపారాలు, కార్ రేస్ ల కుంభకోణాలు దగ్గర నుంచి కాళేశ్వరం దాకా కమీషన్లు తీసుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టిన ఘనత మీ దొరల పాలనకే చెందుతుందని, దొరలరాజ్యంపై మమకారం ఉంటే సాగిలపడి పొర్లుదండాలు పెట్టాలిగాని, రూపాయిపాపా పోగేసి ప్రజాసంక్షేమ కార్యక్రమాలను గడప గడపకు అందిస్తున్న ప్రజాప్రభుత్వంలోని నాయకులపై ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యంలో సరికాదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం లేక బిజెపితో చీకటి ఒప్పందం పెట్టుకుని బిజెపికి ఊడిగం చేసిన చరిత్ర మీదని, ఆఖరికి మీ పాలనలో గ్రామ సర్పంచులే ఆత్మహత్యలు చేసుకున్న నీచాతినీచమైన రోజులు ప్రజలు మరవలేదని, మీరు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత తమరికి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న భట్టి విక్రమార్క ఎంతో బాధ్యతతో అహర్నిశలు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న విధానాలను చూసి ఓర్చుకోలేకనే అవాకులుచెవాకులు పేలుతున్నావని, నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం ప్రజానీకం మరియు కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని రెట్టింపు సత్కారాలు చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## విభాగ అధిపతులుగా బయటి వ్యక్తులను నియమించడం సరైనదికాదు

**- సింగరేణి సంస్థ సీఅండ్ఎండీకి సీఎంఓఏఐ మణుగూరు నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :




ఇటీవల సింగరేణి ఉద్యోగ ప్రకటనలో (చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ / చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్) కాంట్రాక్టు పద్దతిలో సర్వీసులేని బయటి వ్యక్తులను విభాగ అధిపతులుగా నియమించడం సరైనది కాదని మణుగూరు ఏరియా సీఎంఓఏఐ నాయకులు అన్నారు. బుధవారం వారు సింగరేణి సంస్థ సీఅండ్ఎండీకి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ద్వారా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను సమిష్టికృషితో అత్యంత లాభదాయక సంస్థగా మలుచుకున్నామని, ప్రస్తుత సమయంలో 30సంవత్సరములకు పైబడి అనుభవం కలిగి ఉన్న సర్వీస్‌లో ఉన్నవారిని, జవాబుదారీ తనముతో పనిచేసేవారిని కాకుండా కొత్తపద్దతిలో బయటి వ్యక్తులను తాత్కాలికంగా నియమించడానికి ప్రయత్నించడం అంకితభావంతో పనిచేసే అధికారులను నిరుత్సాహానికి, అభద్రత భావానికి గురిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా సీఎంఓఏఐ నాయకులు పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్ బోర్డు నిర్లక్ష్యం

**- ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్ ప్రశ్నలో పొరపాటు**

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 12 :




ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష పేపర్ లో బోర్డు నిర్లక్ష్యంతో విద్యార్థులు నష్టపోతున్నారని, తప్పిదమైన ప్రశ్నకు పరీక్ష రాసిన వారందరికీ పూర్తి మార్కులు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈసపల్లి పవన్ సాయి ఒక ప్రకటన లో తెలిపారు. ఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ పేపర్ లో 7వ ప్రశ్నలో డయాగ్రమ్ చూపించాల్సిన చోట కనిపించకుండా ఉండటంతో విద్యార్థులు గందరగోళానికి గురయ్యారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ పొరపాటున ఇంటర్మీడియట్ బోర్డు అంగీకరించినా కేవలం అటెంప్ట్ చేసినవారికే మార్కులు ఇవ్వాలనడం అన్యాయం అని ఈ విషయంపై ఇంటర్మీడియట్ బోర్డు బాధ్యత వహించి ఇంగ్లీష్ పరీక్ష రాసిన వారందరికీ ఆ ప్రశ్న కు మార్కులు ఇవ్వాలని పవన్ సాయి ఇంటర్మీడియట్ బోర్డు ను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండలం నాయకులు, సర్వ రాజు, రాము, నాగరాజు, రవి, వినోద్, పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

కరకగూడెం,ప్రభాత వార్త:



మండలంలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన గిరిశెట్టి శిల్ప మరణించగా వారి పార్థివ దేహం వద్ద నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతుగా ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ కార్యక్రమంలో నాయకులు బరపటి వెంకన్న , వగలబోయిన శ్రీను , కుంచం వీరన్న కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటాం

**- మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :



మణుగూరు మండలంలోని మహాత్మా జ్యోతీబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. ఆయన బుధవారం మండల అధికారులతో కలిసి మహాత్మా జ్యోతీబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యా విధానం, మౌలిక వసతులు, పరిశుభ్రత, మెనూ ప్రకారం విద్యార్థులకు అందే భోజనం, మంచినీటి సరఫరా వంటి అంశాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతుల నిర్వహణ, భోజన నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. పాఠశాలలో మరిన్ని మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులతో చర్చలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గొత్తి కోయగూడెం ప్రజలకు వేసవిలో జాగ్రత్తలపై అవగాహనా కార్యక్రమం..



ఏటూరునాగారం రూరల్,మార్చి 12, ప్రభాతవార్త :

కొండాయి గ్రామపంచాయతీ పరిధిలో ని గొత్తి కోయగూడెంలో ప్రజలు వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండాలని కొండాయి వైద్యాధికారి హెచ్ ప్రణీత్ కుమార్ అన్నారు.ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. గొత్తి కోయగూడెంలో ఉన్న గర్భిణీలు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లు అందజేశారు. ఎండలో బయట తిరగకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమ్మక్క, ఆశాలు లక్షి ‌ ్ర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కుంభకోణంపై కదలని అధికారులు,,,?

### అగ్రికల్చర్ అధికారులకు రైతుల వినతిపత్రం, గ్రామాలకు వెల్లిపంటను చూడని అధికారులు, సర్వేచేయమని కలెక్టర్ ఆదేశించిన కదలని వైనం

**తాడ్వాయి ప్రభాతవార్త(12మార్చి)** మొక్కజొన్న పంటసాగులో నకీలి జరిగి కుంభకోణం చేశరని రైతులు ఆరోపించారు. వెలుగులోకి వచ్చింది. ములుగుజిల్లాలోని తాడ్వాయిమండలం నర్సాపురం కాటాపురం దామెరవాయి, గ్రామాలలో వెలుగులోకి వచ్చింది కంకులకు గింజలులేవు



కంకులే ఉన్నాయి. నకీలీవిత్తనాలని తేలింది. నష్టపరిహారం ఇస్తామని చెప్పిన బాండ్ మొక్కజొన్న ఆర్గనైజర్లు ఉడాయించారు పోలీసు స్టేషన్ సంప్రదించారు. ఆర్గనైజర్ ను ఎస్సై పిలిపించి మాట్లాడితె నలుగురు రైతులకు బాండ్ పేపర్ రాసి ఇచ్చారు. అదేవిదంగా అగ్రికల్చర్ ఏ ఈ ఓ ను సంప్రదించి.వినతిపత్రం సమర్పించారు. మొక్కజొన్న ఎకరానికి 5 టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. ఆదిగుబడి కాదుకథా దిగుబడి రాలేదు పంటరాకపోతె ఎకరానికి డెబ్బైవేలు చెల్లిస్తామన్నారు. అదికూడ ఇవ్వలేదు ఆర్గనైజర్ ఉడాయించాడు. ఈవిషయం కలెక్టర్ దృష్టికి పోయింది. మొక్కజొన్న పంటవేసిన గ్రామాలను సందర్శించి నివేదికి ఇవ్వాలని ఆదేశించారు. కాని మ్డండల వ్యవసాయ అదికారులు పట్టించుకోలేదు. ఈవిషయం పై కాటాపురం రైతులు మండల కేంద్రానికి వెల్లారు. సమస్యలతొ కూడినవినత్తి పత్రం ఇచ్చినట్లు కోడిసతీష్, ఎం డి సాజిత్ ఖాన్ ,మణికంఠ, ఆశోక్ రెడ్డి, పూనెం కృష్ణ, తెలిపారు. కలెక్టర్ దృష్టికి తీసుకెల్లి సమస్యను పసిస్కాసం అయ్యెవిదంగా చూడాలని ఏ ఈ ఓ నుకోరారు. ఆల్ రెడీ కలెక్టర్ దృష్టికి ప,యింది కలెక్టర్ ఈవిషయంపై వ్యవసాయ అదుకారులకు చెప్పింపారని తెలిపారు.మరొక దపాకూడ చూడమని కోరినట్లు నిర్లక్షంచేస్తె అధికారుల తీరుపై తామె పిర్యాదుచేస్తామన్నారు. ఒక్కొక్కరైతు పెట్టుబడి కింద లక్ష నుంచిమూడులక్షల దాకఖర్చు చేశామన్నారు. బారీ ఎత్తున కంపెని నిర్వహకులు ఆర్గనైజర్లు కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. కలెక్టర్ కూడకంపెనీ యజమానులతొ మాట్లాడినట్లు తెల్సిందన్నారు.

## ఇల్లందులో రేషన్ బియ్యం పట్టివేత..

ఇల్లెందు టౌన్, మార్చి 12, ప్రభాతవార్త:



ఇల్లందు పట్టణం, మండలంలో బుధవారం పౌరసరఫరాల శాఖ డిటి యాకుబ్ పాషా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా మండలంలోని ముకుందాపురంలో వెంకటరమణ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 9 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని నెంబర్ 2 బస్తీలో గల సారయ్య ఇంట్లో 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం, సివిల్ లైన్ లో మహబూబ్బీ ఇంట్లో నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు డిటి తెలిపారు. పట్టుబడ్డ వారిపై 6ఏ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించామని భవిష్యత్తులో సైతం పిడిఎఫ్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉద్యోగుల యాన్యువల్ ఇంక్రిమెంట్‌కై ఆడిట్ నిర్వహణ

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియా వై.సీ.ఓ.ఏ క్లబ్ లో మార్చి నెల అర్హతను అనుసరించి ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు యాన్యువల్ ఇంక్రిమెంట్ బేసిక్ అప్డేషన్ కై కార్పొరేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ సిబ్బంది వినేష్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ యాన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిటింగ్ కార్పొరేట్ కార్యాలయముకు వెళ్లి ఆడిటింగ్ జరిగేదని, ఇప్పుడు ఈ ప్రక్రియను ఇల్లందు ఏరియాకు ఆడిట్ డిపార్ట్మెంట్ వచ్చి ఉద్యోగుల యొక్క యాన్యువల్ ఇంక్రిమెంట్ మార్చి నెలసరి జీతంతో రావడం కొరకు మరియు ఎటువంటి జాప్యం జరగకుండా ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్మెంట్ బృందంతో ఆడిటింగ్ ను నిర్వహించామన్నారు, ఈ ఆడిటింగ్ లో ఇల్లందు ఏరియా లోని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ ఉద్యోగుల యాన్యువల్ ఇంక్రిమెంట్ ను ఆడిటింగ్ చేయడం జరిగిందని, అలాగే ఆడిటింగ్ లో వ్యక్తపరిచిన సందేహాలను పరిష్కరిస్తూ తగిన సమయంలో సుమారు 394 మంది ఉద్యోగుల యొక్క బేసిక్ అప్డేషన్ ప్రపోజల్ ను ఆడిటింగ్ చేశామన్నారు. ఇందులో 307 మంది ఉద్యోగులు డైలీ రిలేటెడ్ వారు ఉండగా 87 మంది మంత్లీ రేటెడ్ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం పర్సనల్ జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ లలిత, ఇల్లందు ఏరియాలోని మైన్స్ మరియు డిపార్ట్మెంట్లో పని చేస్తున్న సంబంధిత క్లారిటికల్ సిబ్బంది పాల్గొనారు.

## నియామక పత్రాలు అందజేత

కొత్తగూడెం టౌన్, మార్చి 12 – ప్రభాతవార్త:



జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశానుసారం భర్తీ చేయబడ్డ 9 మంది ఆయుష్ ఫార్మాసిస్టు అభ్యర్థులకు అపాయింట్‌మెంటన ఆర్డర్ కాపీలను డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ అందజేశారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని, పని ప్రదేశంలోనే నివసించాలని చెప్పారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇల్లందు ఏరియాను కాపాడుకుంటాం..

ఇల్లందు అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియాను కనుమరుగు కాకుండా కాపాడుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం జెకె5 ఓసిలో జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జెకె విస్తరణ ఓసి ప్రారంభమయ్యే వరకు ప్రస్తుత ఓసి నడిచేలా కృషి చేయాలని కోరారు. ఈనెల 7,8 తేదీలలో సి అండ్ యండి స్థాయిలో జరిగిన మీటింగ్ లో ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సొంత ఇంటి పథకం, వడ్డీ లేని ఋణం, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు, ప్లే డే లలో ఎన్1 ఎత్తి వేయాలని, ప్రస్తుతం ఉన్న జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్ హోదా పేర్లను మర్చి జనరల్ అసిస్టెంట్ గా చేయాలన్నారు. ఇన్ కమ్ టాక్స్, సోంత ఇంటి పథకం తదితర అంశాలపై యాజమాన్యంతో పూర్తి స్థాయిలో మాట్లాడడం జరిగిందని తెలిపారు. కార్మికులు ఎవరు ఆందోళన చెందవద్దని వారికి అండగా ఏఐటియుసి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం జెకె 5 ఓసి క్వారిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఏరియా ఉపాధ్యక్షులు రాజారామ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, పిట్ సెక్రటరీలు బొల్లెద్దుల శ్రీనివాస్, జయరాజ్, తిరుమల రావు, కిషోర్, రమేష్, శ్రీనివాస్, ఎస్. రవి, హుసేన్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, రమేష్ కుమార్, వివేక్ కుమార్, ఎన్ ప్రతాప్ కుమార్, జక్కుల శ్రీనివాస్, అమ్మ ఆంజనేయులు, గోపి సింగ్, ప్రసాదరెడ్డి, బొల్లి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నో స్మోకింగ్ డే

ఇల్లెందు టౌన్, మార్చి 12, ప్రభాతవార్త:



నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి భూక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం నో స్మోకింగ్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కామర్తపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కదారి ఉష, బాయ్స్ రెసిడెన్సీ స్కూల్ లో నో స్మోకింగ్ డే కార్యక్రమంలో విద్యార్థులకు పొగ తాగడం వల్ల అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం వ్యాస రచన పోటీలు, అవేర్నెస్ ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సహకరిచినందుకు స్కూల్ హెచ్ఎం పి.సంజీవరావు, పిఈటి డి. క్రిష్ణ, స్కూల్ యాజమాన్యానికి నెహ్రు యువ కేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన దిండిగాల..

ఇల్లందు టౌన్, మార్చ్ 12, ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని నందినగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ బుధవారం కలిశారు. ప్రజల స్థితిగతులు, పార్టీ నిర్మాణం, అలాగే వచ్చే నెల ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై మాట్లాడారని దిండిగాల రాజేందర్ తెలిపారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సందర్భంగా వరంగల్‌లో లక్షలాది మంది సమక్షంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేసీఆర్ సూచించారన్నారు. ముఖ్యంగా 6 గ్యారెంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రజల్లో ఎండగట్టాలని సూచించారనీ ఆయన తెలిపారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్.

**గోవిందరావుపేట ప్రభాతవార్త :**



ములుగు జిల్లాలో గత కొద్ది రోజులుగా పేద,అమాయకపు ఆదివాసి, గిరిజన రైతులను లక్ష ్యంగా చేసుకుని దళారులు నకిలీ,పూర్తిస్థాయిలో సేద్యం కానీ దిగుబడి రాని విత్తనాలు రైతులకు ఇచ్చి అనేక రూపాయల పెట్టుబడులు పెట్టించి రైతులను మోసం చేసి ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్న దళారువస్థలను మరియు వారికి వత్తాసు పలుకుతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గోవిందరావు పేట మండల అధ్యక్షులు నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో మారుమూల ప్రాంతాలలో వరి పంట తరువాత ఆ స్థాయిలో ఎన్నో వందల ఎకరాలను మొక్కజొన్న పంటను రైతులు సాగు చేసుకుంటున్నారు. సాగునీరు, పెట్టుబడి తక్కువగా ఉంటుందని రైతులు మొక్కజొన్న పంటను మారుమూల ప్రాంతాలలో ఎక్కువగా పండిస్తుంటారు దీనిని అదునుగా చేసుకొని దళారులు చీకటి ఒప్పందం కుదుర్చు కున్ని కొన్ని మల్టీ నేషనల్ కంపెనీల యొక్క విత్తనాలను దిగుబడి రాగానే ఎక్కువ ధర పలుకుతాయని అంతర్జాతీయ మార్కెట్లో రేటు ఎక్కువగా ఉంటుందని స్వయంగా కంపెనీలే వచ్చి రైతుల దగ్గర పంట కొనుగోలు చేస్తుందని అమాయక ఆదివాసి,గిరిజన రైతులను లక్ష ్యంగా చేసుకొని దళారులు నకిలీ,విత్తన ఉత్పత్తి లేని దిగుబడి సరిగా లేని విత్తనాలు రైతులకు మాయమాటలు చెప్పి ఇచ్చి పంట సాగు చేసి రైతులను ఆర్థికంగా పెట్టుబడి పెట్టించి రైతులకు నట్టేట ముంచే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.ఆర్గనైజర్లు ఏజెన్సీ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా దళారులు రైతులకు పలు రకాల కంపెనీల విత్తనాలు అందజేస్తున్నారో వారి కంపెనీ యొక్క వివరాలు రైతులకు చెప్పకుండా ఏజెంట్లు దళారులు రైతులకు విత్తనాలు ఇచ్చి పంట చేతికి వచ్చినంక రైతులకు తెలియకుండా సంబంధించిన కంపెనీ లకు అధిక ధరలకు అమ్ముకొని రైతులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుని లాభాలు అర్జించుకుంటున్నాయి.మరి కొంతమంది రైతులు దళారులు ఇచ్చిన నకిలీ,ప్రాచుర్యంలో లేని విత్తనాలు సేద్యం చేసి పంట దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయి దళారి వ్యవస్థ మోసంలో వారి యొక్క పరిస్థితి నానాటికి దిగజారిపోయి రైతు కూలీలుగా వారి పొలంలోనే మారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. పెట్టిన పెట్టుబడి కూడా వెళ్ళక దళారుల ఉచ్చులో పడి రైతులు మోసపోయి అంత కాకుండా రైతులు ఇదేంటి పరిస్థితి అని అడిగితే రైతుల పైన దౌర్జన్యాలకు బెదిరింపులకు పాల్పడే అటువంటి పరిస్థితులు ఉన్నాయి అని అన్నారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వ్యవసాయ శాఖ అది. కారులను పంపించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి మొక్కజొన్న వేసిన రైతుల దగ్గరికి వెళ్లి వివరాలు తీసుకొని ఏ ఏ కంపెనీల విత్తనాలు ఆర్గనైజర్ల వివరాలు పూర్తిగా స్వీకరించి ప్రభుత్వానికి వెంటనే నివేదిక సమర్పించాలని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ఆదుకొని ఏ ఏ కంపెనీల విత్తనాలు వల్ల రైతులు నష్టపోయారు ఆ కంపెనీల పైన కఠిన చర్యలు తీసుకొని రాబోయే రోజులలో మరే రైతు కూడా నష్టపోకుండా ఆ కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టి సంబంధించిన ఆర్గనైజర్లు వ్యక్తులపైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి ఏజెన్సీ ప్రాంతాలలో రైతులు పండించే అన్ని పంటల మీద వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటి కప్పుడు అన్ని విషయాలు తెలుసుకుంటూ రైతులు పండించే పంటల విషయాలలో రైతులకు పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాలు అన్ని విషయాలు రైతులకు తెలియజేస్తూ రైతులు ఆర్థికంగా,సామాజికంగా నష్టపోకుండా చేయాలని ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రైతుల తరఫున ప్రభుత్వాన్ని ఇటువైపు వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.ఈ కార్య క్రమంలో గోవిందా రావు పేట మండల అధ్యక్షులు లాకవత్ నరసింహా నాయక్,చల్వాయి గ్రామ పార్టీ అధ్యక్షులు నాం పూర్ణ చందర్,మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, శ్రీనివాస్, జ్యోతి, రఘు, బొల్లం ప్రసాద్, భూరెడ్డిమధు, ఒదెలు, సంజీవ, వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో మధ్యాహ్నం భోజన కార్మికులకు నిధులు కేటాయించండి

- ఏఐటియుసి నేత రామకృష్ణ

సత్తుపల్లి మార్చి 12 ప్రభాతవార్త:



నియోజకవర్గం కేంద్రమైన సత్తుపల్లిలో తాపీ వర్కర్స్ యూనియన్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి మధ్యాహ్న భోజన పథకంవర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కుంట వెంకమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మధ్యాహ్నం భోజనం కార్మికులకు 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు 3000 వేతనాన్ని 10000 పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని తక్షణమే ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్లో నిధులు ఇచ్చి కార్మికుల ఆదుకోవాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత పది నెలకాలంగా ఎగ్ బిల్లులు 9 10 తరగతుల మెనూ బిల్లులు పెండింగ్లో ఉన్నవని అలాగే 2023 అక్టోబర్ నుంచి 2024 జనవరి వరకు సీఎం పోషకాహారం పథకానికి నిధులు కేటాయించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు. అలాగే పెరిగిన నిత్యవసర ధరలను అనుగుణంగా మెనూ చార్జీలనుపెంచాలని అలాగే రాగి జావా తయారు చేయుటకు గ్యాస్ బిల్లను వంట పాత్రలను ప్రభుత్వమే అందించాలని వారు ప్రభుత్వాన్ని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తడకమళ్ళ యోబు ఏఐటీయూసీ సత్తుపల్లి మండల కార్యదర్శి తలగారపు రామారావు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి మహాదేవ లక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు శ్రీలక్ష్మి వెంకటలక్ష్మి జరీనా పొదిలి సావిత్ర సత్యవతి సీతమ్మ నాగలక్ష్మి రాఘవమ్మ చుక్కయమ్మ విజయలక్ష్మి చంటమ్మ రాజ్యలక్ష్మి దేవి విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసిన ఎస్ఐ

లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 - ప్రభాతవార్త:



అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఎస్సై రమణారెడ్డి సూచించారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి... మండలం లోని అనిశెట్టిపల్లి గ్రామం లోని ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం రోజు ఉదయం మాటువేసి ఇసుక ట్రాక్టర్ను పట్టుకొని సీజ్ చేసినట్లుగా ఎస్సై తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు. మండలంలో అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ముర్రేడు వాగు నుంచి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే తనకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు.




# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

- బ్రాంచ్ కార్యదర్శి క్రాంతికుమార్

సత్తుపల్లి మార్చి12 ప్రభాతవార్త :



కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లిజే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్ అధ్యక్షతన ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో గని మేనేజర్ రాజేశ్వరరావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కుసత్తుపల్లి గనులు తలమానకమనిసింగరేణి సంస్థ వార్షిక లక్ష్యంలో జే.వి.యర్ ఓసి ఉత్పత్తి లక్ష్యం 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ యాజమాన్యానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ముఖ్యంగా జే.వి.ఆర్ ఓసీలో ప్రతి డిపార్ట్మెంట్లో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ ఏర్పాటు చేయాలని కోరారు. జే.వి.ఆర్ ఓసి లో సూపర్వైజర్ స్టాప్ ( ఓవర్ మెన్ ) నూతన రూమ్ ఏర్పాటు చేపించాలని , జె.వి.ఆర్ ఓసి లో ప్రస్తుతం ఉన్న మిషనరీ డంపర్లు , శవల్స్ , మోటర్ గ్రేడర్ , క్రేన్స్ , వాటర్ టాంకర్స్ అత్యధిక గంటలు నడిచాయని , కొన్ని మిషనరీలు సర్వేడ్ ఆఫ్ దగ్గరలో ఉన్నాయని ఆయన అన్నారు. అత్యధిక ఉత్పత్తి తీస్తున్నటువంటి జే.వి.ఆర్ఓసిలో నూతనంగా డంపర్లు , శవల్స్ , డోజర్స్ , అధిక కెపాసిటీ వాటర్ టాంకర్లు ఇతర హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని యాజమాన్యాన్ని క్రాంతి కుమార్ కోరారు. సత్తుపల్లి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఉద్యోగులకు కన్వీనెంట్స్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరారు.వర్క్ షాప్ లో మెకానికల్ ఫోర్ మెన్ నియమించాలని , టెక్నీషియన్స్ , హెల్పర్స్ , ఈపి గ్రీజర్స్ , ఈపీ హెల్పర్స్ , యాక్టింగ్ ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని జె.వి.ఆర్ ఓసి నుండి అత్యధిక ఉత్పత్తి సాధిస్తున్నటువంటి ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించాలని కోరారు. ప్రధాన రహదారి వద్ద జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆర్చ్ ఏర్పాటుకు కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గని మేనేజర్ రాజేశ్వరరావు స్పందిస్తూ తమపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె.వి.ఆర్ ఓసి అధికారులు , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడలు ప్రారంభం.

**వాజేడు ప్రభాతవార్త** వాజేడు మండలం ఘనపురం గ్రామంలో సమ్మక్క సార్లమ్మ జాతర సందర్బంగా నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 12 13 తేదీలలో నిర్వహించబడే వాలీబాల్ టోర్న మెంట్ను బుధవారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్ రావు రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారం భించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఏజెన్సీ లో క్రీడా కారులను ప్రోత్సా హించడం లో భాగం గారు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కుర్సం ప్రవీణ్,శాంతకుమారి, పూనెం కృష్ణ బాబు,నిర్వహణ కమిటీ సభ్యులు ఎట్టి పవన్, బొగ్గం బాబు, చేప అర్జున్, ఎట్టి శివ, పీడీ బొత్స నర్సింహా మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి...



*కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

ఈ నెల 17,18 తేదీలలో అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కామేపల్లి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి, కార్యదర్శి ఎస్.నాగమణి బుధవారం పిలుపునిచ్చారు.కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులకు ఈ మేరకు మెమోరాండంను సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ అంగన్వాడీ మొబైల్ సెంటర్‌ను రద్దు చేయాలని, అంగన్వాడీ టీచర్లకు ప్రతి నెల 1వ,తేదీనే వేతనాలు చెల్లించాలని కోరారు.అంగన్వాడీ టీచర్‌లు, హెల్పర్‌లను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల ప్రకారం రూ. 18వేలు వేతనం పెంచాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.అదే విధంగా మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కి రూ.2లక్షలు, హెల్పర్స్ రూ. లక్ష పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, బీఎల్‌వో డ్యూటీ రద్దు చేయాలని, కారుణ్య నియామకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పులసం స్వరూపరాణి, ఎన్.అహల్య, నాగరత్న, ఎస్‌కె.సొందుబీ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్ష విజయవంతం కోరుతూ పొన్నెకల్లులో ముమ్మరంగా ప్రచారం



*కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

భీమ్ దీక్ష విజయవంతం కోరుతూ కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.నేలకొండపల్లి లో బౌద్ధ స్థూపం వద్ద భీమ్ దీక్ష కార్యక్రమంను ఉమ్మడి ఖమ్మం జిల్లా స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించడం జరుగుతుందని చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్‌లు తెలిపారు.రిటైర్డ్ ఐపీఎస్ డా॥ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.బుద్ధుడు, అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ భీమ్ దీక్షను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.విస్తృతంగా నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో గోపికృష్ణ, బల్లాల వెంకటేశ్వర్లు, మండల శంకర్, వెంకట రాములు, కిన్నెర అశోక్, పందుల కళావతి, అంగడుగుల సునీత తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్షను విజయవంతం చేయండి...


## చిప్పలపల్లి శ్రీనివాసరావు పిలుపు

*కామేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:*

భీమ్ దీక్ష విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను కామేపల్లి మండలం కొత్తలింగాలలో మంగళవారం ఆవిష్కరించారు.ఈ సదర్భంగా నేలకొండపల్లి మండలంలోని బౌద్ధ స్థూపం వద్ద భీమ్ దీక్ష కార్యక్రమం ఉమ్మడి ఖమ్మం జిల్లా స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించడం జరుగుతుందని చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్, పాలె మధు, సిహెచ్ మధులు తెలిపారు.రిటైర్డ్ ఐపీఎస్ డా॥ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.కామేపల్లి మండలంలోని బుద్ధుడు, అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని భీమ్ దీక్షను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్‌గా జెర్రిపోతుల నియామకం

*నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి గ్రామంకు చెందిన రాష్ట్ర యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రేస్ ఇంచార్జ్‌గా నియామకమైనారు. ఈ మేరకు రాష్ట్ర యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్‌రెడ్డి బుధవారం ఇక్కడికి నియామకం ఉత్తర్వులు పంపారు. ఈ సందర్భంగా జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి భాద్యతలను అప్పగించిన రాష్ట్ర యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రేస్ ఇంచార్జ్‌లు సురభి, ఖలీద్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చెరకు రైతులకు టన్నుకు 250 గ్రాముల ఉచితంగా చెక్కర పంపిణీ

### -చెరకు సాగు విస్తీర్ణం పెంచండి

### -మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య వెల్లడి



*నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

2024-25 సీజన్‌కు గాను మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతులకు టన్ను ఒక్కింటికి 250 గ్రాముల చొప్పున ఉచితంగా చక్కెరను బుధవారం మాధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా చెరకు సాగు వలన ఫ్యాక్టరీకి నష్టాలు వస్తున్నా రైతుల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చెరకు క్రషింగ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాంత రైతుల అభివృద్ధి కోసమే నష్టాలలో ఉన్న ఫ్యాక్టరీని కొనుగోలు చేసామని ఆయన చెప్పారు. అనేక రకాలుగా నష్టాలను భరిస్తూ రైతుల కోసం అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తున్నామని ఆయన చెప్పారు. తాము చేస్తున్న సహకారానికి తోడుగా రైతులు కూడా మరింత విస్తీర్ణంలో చెరకు సాగు చేసి ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరకు రైతులు ఇంటూరి అశోక్, తాళ్ళూరి రవి, నెల్లూరి భద్రయ్య, సూరపనేని రామకృష్ణ, మంకెన వెంకటేశ్వరరావు, తలశిల గోపాలరావు, చింతనిప్పు సైదులు, జటంగి వెంకన్న, బోనగిరి కిరణ్, దండా రంగయ్య, ఫ్యాక్టరీ అధికారులు ఏవిపి కోటయ్య, జిఎం వెంకటేశ్వర్లు, కూన్ డిజిఎం అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## 13న పండితాపురం పశువుల సంత వేలం

### ఎంపీడీవో జి.రవీందర్

కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణప్రసాద్ పశువుల సంత నిర్వహణకు ఈ నెల 13న వేలం పాట నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో జి.రవీందర్, స్థానిక పంచాయితీ కార్యదర్శి శంకర్ మంగళవారం తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను చేపట్టే ఈ వేలం సంత ఆవరణంలో జరుగుతుందని వెల్లడించారు.పంచాయితీ పరిధిలోని గిరిజనులు మాత్రమే పాల్గొనేందుకు అర్హులని, ధరావత్ సొమ్ము రూ.30లక్షలు సాల్వెన్సీ కింద రూ.5లక్షలు చెల్లించి పాల్గొనాలని వారు కోరారు.






నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయం

### -వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల వెల్లడి



*నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం నందు మార్కెట్ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రబీ పంటకు పట్టాలు సిద్దంగా ఉన్నాయని చెప్పారు. గతంలో కంటే ధాన్యం కొనుగోలు సెంటర్‌లను ఎక్కువగా ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. గత పాలకవర్గం సమావేశంలో చేసిన తీర్మానాలను వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చదివి వినిపించారు. అలాగే, స్దానిక వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రత్యేకశ్రేణి కార్యదర్శిగా భాద్యతలు చేపట్టిన అజ్మీర పంతులును వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్దానిక వ్యవసాయ మార్కెట్ కమిటి గ్రేడ్‌త్రీ సెక్రటరీ వి.నాగేశ్వరీ, కూసుమంచి ఏడిఏ బి.సరిత వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ కొండపల్లి సురేష్, పాలకవర్గం డైరక్టర్‌లు మీసా నాగేశ్వరరావు, సూరేపల్లి రవి, చిట్టూరి అచ్చయ్య, భూక్య సేత్యానాయక్, మొక్క ఉపేందర్, భాణోత్ బొంగనాయక్, ఎస్.సత్యనారాయణ, తిప్పాని సరోజిని, భాణోత్ సైదానాయక్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదస్తుగా మాజీ సర్పంచ్‌ల అరెస్టు



*నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీల మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్‌లోని అసెంబ్లీ ముందు ధర్నా ఆంధోళన చేసేందుకు బయలు దేరనున్న బోదులబండ, అమ్మగూడెం గ్రామాల మాజీ సర్పంచ్‌లు అనగాని నర్సింహరావు, గండు సతీష్‌లను బుధవారం నేలకొండపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాగా తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారని మాజీ సర్పంచ్‌లు అనగాని నర్సింహరావు, గండు సతీష్ ఆరోపించారు.

# అంతర్‌రాష్ట్ర దొంగలను పట్టుకోవడంలో తల్లాడ పోలీస్‌ల పాత్ర కీలకం







**- సిపి, ఏసిపి, సీఐ అభినందనలు**

*తల్లాడ, ప్రభాతవార్త*

వృద్ధ మహిళను బంధించి దోపిడికి పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో వైరా సర్కిల్ పరిధిలోని తల్లాడ పోలీస్‌ల పాత్ర కీలకంగా మారింది. సీఐ ఎన్.సాగర్ పర్యవేక్షణలో తల్లాడ ఎస్సై కొండలరావు, శిక్షణ ఎస్సై బాణోత్ వెంకటేష్, కానిస్టేబుల్ బాణోత్ బాలాజి నిర్విరామ కృషిచేశారని పోలీస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ముందుగా దొంగలు గత నెల 12వ తేదీన కారులో గుంటూరు నుండి విజయవాడ, కంచికచర్ల, పరిటాల మీదుగా మధిర నుండి వైరాకు చేరుకుని వృద్ధ మహిళను బంధించి ఇంట్లో ఉన్న నగదుతో పాటు నగలను దోపిడి చేసి, వైరా నుండి ఖమ్మం, కోదాడ మీదుగా పెనుగంచిప్రోలు గ్రామంలో నుండి నేషనల్ హైవే మీదుగా గుంటూరు చేరుకున్నారు. దొంగలు కారు నెంబర్ ప్లేట్లను మార్చుకుంటూ గుంటూరుకు చేరుకున్న విషయాన్ని సిబ్బంది పదిహేను రోజుల పాటు సీసీ కెమెరాలను పర్యవేక్షించడంతో కారు ఆచూకితో పాటు దొంగల సమాచారం తెలుసుకోవడంలో కీలకంగా మారారు. ఇరవై రోజుల పాటు సీఐ పర్యవేక్షణలో సిబ్బంది దొంగలను పట్టుకోవడం కోసం నిర్విరామ కృషిచేయడంతో అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించినందుకు సిపి చేతుల మీదుగా వారు నగదు రివార్డును అందుకున్నారు. ఏది ఏమైనా తల్లాడ పోలీస్‌లు అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించినందుకు వైరా ఏసిపి, సీఐ సాగర్‌లు సిబ్బందికి నగదు అందించి, తల్లాడ ప్రతిష్ఠను పెంపొందించారనడంలో సందేహం లేదు. ఈ సందర్భంగా సిబ్బందిని పలువురు అభినందించారు.

# బడ్జెట్ సమావేశాలా..!? కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా..!?

*కొత్తగూడెం టౌన్, మార్చి 12 - ప్రభాతవార్త:*



అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ప్రసంగం బడ్జెట్ సమావేశాలా..!? లేక కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా..!? అన్న అనుమానం కలుగుతోందని, అమలు కానీ హామీలను గవర్నర్ ఎంతో అందంగా వివరించారని, ఏడాదిలో 55వేల ఉద్యోగాలు, దావోస్ పర్యటనలో పెట్టుబడులు అంతా బోగస్ అని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మభ్యపెడుతున్నారని, గవర్నర్ హోదాను కాంగ్రెస్ ప్రభుత్వం దిగజార్చిందని, గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం చెందిందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. బుధవారం నుంచి ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని, రైతు సమస్యలతో పాటు దేనని ప్రస్తావించలేదని, గవర్నర్‌తో అన్నీ అబద్ధాలే చెప్పించారన్నారు. ఈ తరం లో ఉన్న వారు కలలో కూడా కాంగ్రెస్ కు ఓటు వేయరు అని వాస్తవాలు మాట్లాడాల్సిన గవర్నర్ చేత కాంగ్రెస్ కరపత్రం చదివించటం విడ్డూరంగా ఉందన్నారు.

# ప్రణాళికా బద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
## ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్నిపరిశుభ్రంగాఉంచుకోవాలి
## ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 12 ప్రభాత వార్త*

ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.బుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు.

వరద వచ్చినప్పుడు చూసుకుందాం అని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు.గతంలో వచ్చిన పరిస్థితి మరోసారి ఖమ్మం నగరానికి రాకూడదని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కష్టాలు ఉన్నా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా దేశంలో అత్యధికంగా పట్టణీకరణ జరుగుతుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రశాంతమైన ఖమ్మం నగరం తయారు చేస్తున్నామని, శాంతి భద్రతలు పకడ్బందీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ న్యాయబద్ధమైన పద్ధతులలో తొలగించాలని మంత్రి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద కలెక్టర్ ద్వారా సహాయం అందించాలని అన్నారు.ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్ కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇక్కడ పని చేయాలని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. రోడ్ల పైకి వేస్తున్న ర్యాంపులను కూడా పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఆర్డిఓ కార్యాలయ రోడ్డు డివైడర్ తొలగిస్తేనే సంతోషించారని అన్నారు.ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులను ఎక్కడ ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు గురి చేయవద్దని , పనులలో ఆటంకం కలిగించవద్దని అన్నారు. ప్రభుత్వ భూములలో జెండాలు పాతడం ఆపేయాలని, పేదలకు కలెక్టర్ ద్వారా అర్హత మేరకు భూ పంపిణీ చేస్తామని అన్నారు. రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఖమ్మం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు ఉండకూడదని, పట్టణం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రజల మధ్య కష్ట పడితేనే ఫలితం లభిస్తుందని అన్నారు. మనకు ఉన్న పదవులు శాశ్వతం కాదని, మనం చేసిన పని మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రపంచంలో వచ్చే మార్పులపై మనం దృష్టి పెట్టాలని, రెండు సంవత్సరాల క్రితం దేశంలో పట్టణీకరణ కారణంగా అర్బన్ జనాభా పెరిగిందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి తుమ్మలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులను ఉపయోగిస్తూ ఖమ్మం నగరంలో త్రాగునీరు వస్తుందా, పారిశుద్ధ్య పనులు రెగ్యులర్ గా జరుగుతున్నాయా, ప్రజల కష్టాలను తీర్చేందుకు అధికారులు ఫీల్డ్ లెవల్లో ఉన్నారా లేదా అని మంత్రి నిరంతరం సమీక్షి స్తూనే ఉంటారని కలెక్టర్ తెలిపారు. దూర దృష్టితో పనిచేస్తేనే ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు పేరు వస్తుందన్నారు. వరదల సమయంలో ప్రజలను కాపాడేందుకు పగలు, రాత్రి కష్టం చేశామని, రెండు రోజులలో నష్ట పరిహా రం కూడా అందించామన్నారు. రాబోయే రోజులలో వరదలు వచ్చినప్పుడు నష్టాన్ని, వరద ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఖమ్మం లాంటి చిన్న నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వచ్చిందంటే మంత్రి కృషి ఎంతో ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితు లు మెరుగవుతాయని, ఆసుపత్రి బిల్లులు తగ్గుతాయనీ,ప్రజలకు అసౌకర్యం కలగకుండా వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొంతకాలం మనకు కష్టం ఉన్నా భవిష్యత్తు తరాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో బాగు పడతాయని తెలిపారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ఉన్న విధంగా భవిష్యత్తులో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ద్వారా దేశం లోనే పెద్ద నగరాలతో మన ఖమ్మం పోటీ పడుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ,.. డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, పర్యాటకంగా అన్ని రకాలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో వరదల వల్ల వచ్చిన దుస్థితులు మరోసారి రాకుండా కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి ఉగాది నాటికి పనులు పూర్తి చేసేలా మంత్రి తుమ్మల పర్యవేక్షి స్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంలోనే ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. కృష్ణా, గోదావరి నదులను సీతారామ ప్రాజెక్టు ద్వారా లింక్ చేసి ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించిన భగీరధుడు తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. పూణే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగు పడిందని అన్నారు. ప్రజల సహకారంతో పూణే కంటే మెరుగ్గా ఖమ్మం నగరాన్ని అందంగా తయారు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిదిన్నర కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను 250 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆక్రమణలను తొలగింపుకు సర్వే చేస్తున్నామని, ఆక్రమణల తొలగింపులో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు



# మాదిగ జాతికి న్యాయం చేయాలి

*తల్లాడ, మార్చి 12, ప్రభాతవార్త*

ఎంఆర్‌పిఎస్ వర్గీకరణపై తక్షణమే బిల్లు ప్రవేశపెట్టి మాదిగ జాతికి న్యాయం చేయాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ కోర్ కమిటి సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు.బుధవారం నుండి రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రూప్ 1,2 ఫలితాలను నిలిపివేసి,సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, దారెల్లి వెంకటేశ్వరరావు, వాడవల్లి నాగేశ్వరరావు, జయరాజు, సురేష్, అద్దంకి వెంకటేశ్వర్లు, గొడ్ల శ్రీను, యాకోబు, నారపోగు ప్రసాద్ పాల్గొన్నారు.